# విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే **చట్టం మీ చుట్టం** దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**9581419999**



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక






సంపుటి : 14 ● సంచిక : 03 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi గురువారం 15 జనవరి 2026 ● పేజీలు : 4 ● వెల 2/-




# తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

- ఎపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు
- భారీగా తరలిచ్చిన తెలుగు రాష్ట్రాల వీక్షకులు
- ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు
- ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర నేతల రాకతో హడావిడి

విజయవాడ,జనవరి14 :తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా మొదలయ్యాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదితరులు తిలకించారు. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు,

మిగతా 2వ పేజీలో..

# తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబరాలు

● భోగిమంటలు వేసిన రాష్ట్రాల ప్రజలు ● భోగి వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

**విజయవాడ,జనవరి14 చట్టం న్యూస్:** తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబరాలు మొదలయ్యాయి. వేకువజామునే భోగిమంటలు వేసి ఆనందంగా పండగను ప్రారంభించారు. హైదరాబాద్ తదితర గ్రామాల్లో ఉదయమే భోగిమంటలు వేశారు. గేటెడ్ కమ్యూనిటీల్లో పెద్ద ఎత్తున భోగి జరుపుకున్నారు. ఏపీ వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మూడు రోజుల సంక్రాంతి పండుగలో తొలిరోజు భోగి సంబరాలు వైభవంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజామున ఇంటి ముంగిళ్లలో భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేసుకుంటూ ఆటపాటలతో రాష్ట్ర ప్రజలు ఉత్సాహంగా గడిపారు . సూర్య భగవానుడు ధనస్సు రాశి నుంచి

మిగతా 2వ పేజీలో..



# మరోమారు రాజ్యసభకు నో

## దిగ్విజయ్‌కు పార్టీ పరోక్ష సూచన

**భోపాల్,జనవరి14 చట్టం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మూడోసారి రాజ్యసభకు పోటీ చేయడం లేదని చెప్పారు. ఏప్రిల్ 2026లో ఆయన పదవీకాలం ముగియనున్నది. అయితే మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ శాఖ అధ్యక్షుడు ప్రదీప్ అహిర్‌వార్ నుంచి అభ్యర్థన రావడం వల్ల దిగ్విజయ్ తన రాజ్యసభ సీటును త్యాగం చేయబోతున్నట్లు తెలుస్తున్నది. షెడ్యూల్ కులాలకు చెందిన నేతను ఎగువ సభకు పంపాలని భావిస్తున్నట్లు ప్రదీప్ తెలిపారు. జనవరి 13వ తేదీన ప్రదీన్ ఓ లేఖ రాశారు. సామాజిక న్యాయం కోసం మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ సీటుపై ఓ దళితుడిని పంపాలని భావిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో ఎస్సీలు 17 శాతం ఉన్నట్లు తెలిపారు. రాజ్యసభను వదిలేది నా చేతుల్లో లేదని, కానీ తన రాజ్యసభ సీటును ఖాళీ చేస్తున్నానని దిగ్విజయ్ ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. 2014 నుంచి ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. మధ్యప్రదేశ్ సీఎంగా యాన రెండు సార్లు బాధ్యతలు నిర్వర్తించారు. 1993 నుంచి 2003 వరకు ఆయన సీఎంగా చేశారు. 2003లో ఓడి పోయిన తర్వాత రాజకీయాలకు దిగ్విజయ్ స్వస్తి పలికారు. పదేళ్ల తర్వాత ఆయన రాజ్యసభలోకి ఎంట్రీ ఇచ్చారు.

# మోడీ సంక్రాంతి, మాఘుబిహు శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ,జనవరి14 చట్టం న్యూస్:** ప్రధాని మోడీ ప్రజలకు మకరసంక్రాంతి, మాఘ బిహు మరియు పొంగల్ శుభాకాంక్షలు తెలిపారు. మకర సంక్రాంతి శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ.. భారతీయ సంస్కృతి -సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నువ్వులు, బెల్లం తీపితో నిండిన ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం,శ్రేయస్సు, విజయం నింపాలని కోరారు. సూర్యుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ప్రార్థించారు. అస్సాంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు నేడు మాఘ బిహు పండుగను

మిగతా 2వ పేజీలో..

# 72 ఏళ్లకోమారు మారుతున్న సంక్రాంతి తేదీ

## 14 నుంచి 15కు మారడం వెనక భూ భ్రమణమే కారణం

హైదరాబాద్,జనవరి14 **చట్టం న్యూస్:** తెలుగు రాష్ట్రాలకు పెద్ద పండగ అంటే సంక్రాంతి. దేశవ్యాప్తంగా కూడా మకర సంక్రాంతిని జరుపుకుంటారు. దేశంలోని పలు ప్రాంతాలలో పొంగల్, లోహ్రీ, మాఘ బిహు, కిచ్డి వంటి వివిధ పేర్లతో పండుగ చేసుకుంటారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సందర్భంలో ఈ పండుగను చేసుకుంటారు. మకర సంక్రాంతి సౌర చక్రం ఆధారంగా ఉంటుంది. అందువల్ల, ఇది దాదాపు ప్రతి సంవత్సరం ఒకే తేదీన వస్తుంది. అయితే ఇటీవలి కాలంలో సంక్రాంతి పండుగ తేదీ మారింది. చాలా సంవత్సరాల పాటు జనవరి 14వ తేదీనే సంక్రాంతిని జరుపుకునే వాళ్లం. అయితే 2008 నుంచి మాత్రం జనవరి 15వ తేదీన సంక్రాంతిని సెలబ్రేట్ చేసుకుంటున్నాం. దీని వెనుక ఓ ఆసక్తికర కారణం ఉందట. భూమి సూర్యుని

మిగతా 2వ పేజీలో..



# పండగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

## ఉద్యోగుల ఖాతాల్లో బకాయిల నగదు జమ ఆనందం వ్యక్తం చేస్తున్న ఉద్యోగ సంఘాలు

**అమరావతి,జనవరి14 చట్టం న్యూస్:** సంక్రాంతి పండగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను కూటమి ప్రభుత్వం బుధవారం చెల్లించింది. దీంతో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల ఖాతాల్లో భారీగా నగదు జమవుతోంది. దాంతో ఆయా ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. సంక్రాంతి పండగవేళ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులకు డీఏ, డీఆర్ ఎరియర్లు, సరెండర్ లీవులతోపాటు కాంట్రాక్టర్లకు పెండింగులో ఉన్న బిల్లులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దాంతో

మిగతా 2వ పేజీలో..

# రాష్ట్రప్రజలకు చంద్ర బాబు సంక్రాంతి శుభాకాంక్షలు

## పండగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్ష



**అమరావతి,జనవరి14 చట్టం న్యూస్:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. కాగా, ప్రస్తుతం ముఖ్యమంత్రి తన స్వగ్రామం నారావారిపల్లిలో ఉన్నారు. కుటుంబసమేతంగా గ్రామానికి

మిగతా 2వ పేజీలో..

# పల్లెల్లో అంతటా సంక్రాంతి శోభ

## కూటమి రాకతో పల్లెల్లో ప్రశాంత జీవనం

## డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**అమరావతి,జనవరి14 చట్టం న్యూస్:** తెలుగు రాష్ట్రాల్లోని పల్లెలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ పండుగ అనగానే మన మదిలో మెదిలేది భోగిమంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్తదుస్తులు, పిండి వంటలేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఏపీ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన అవసరం లేనేలేదన్నారు. శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే. ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతితో ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని కోరుకుంటున్నాను. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ పండుగ తెలుగువారందరికీ సర్వైశ్వర్యం ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నానని పవన్ పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సౌభాగ్యాన్ని అందించాలని సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పవన్ ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో పల్లెలు పండుగ శోభతో కళకళలాడుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం రాకతో ఆంధప్రదేశ్ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్నారు. శాంతి, సామరస్యం

మిగతా 2వ పేజీలో..

# మురుగున్ నివాసంలో పొంగల్ వేడుకలు

## స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,జనవరి14(**చట్టం న్యూస్**): పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా పొంగల్ వండారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర

మిగతా 2వ పేజీలో..

## తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

మొదటి పేజీ తరువాయి..



గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి. గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబలపట్నంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు. కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

## 72 ఏళ్లకోమారు మారుతున్న సంక్రాంతి తేదీ

మొదటి పేజీ తరువాయి..

చుట్టూ తిరిగే కక్ష్యలో వచ్చిన చిన్న మార్పు వల్లే సంక్రాంతి పండుగ జనవరి 14 నుంచి 15కు మారిందట. భూమి తన కక్ష్యలో తిరుగుతూ స్వల్పంగా దిశ మార్చుకోవడం వల్ల, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సమయం కొద్దిగా మారుతుంది ప్రతి సంవత్సరం ఈ మార్పు సుమారు 20 నిమిషాలు ఉంటుంది. ఈ 20 నిమిషాల తేడా వల్ల, సుమారు 72 సంవత్సరాలకు ఒకసారి సంక్రాంతి తేదీ ఒక రోజు తర్వాతకు జరుగుతుంది అందుకే 1935 నుంచి 2007 వరకు జనవరి 14న ఉన్న సంక్రాంతి, 2008 నుంచి జనవరి 15కి మారింది. ఇలా 2080 సంవత్సరం వరకు జనవరి 15వ తేదీనే సంక్రాంతి వస్తుందట. 2081వ సంవత్సరం నుంచి మాత్రం సంక్రాంతి జనవరి 16కు మారుతుందట.

## పండగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

మొదటి పేజీ తరువాయి..

భోగి పండుగ రోజు ఈ నగదు బకాయిలు చెల్లించింది. నగదు ఖాతాల్లో జమ కావడంతో వారంతా ఆనందంలో ఉన్నారు. డీఏ, డీఆర్ఏ ఎరియర్స్ నిమిత్తం ఒక్కో ఉద్యోగి, పోలీసుల ఖాతాల్లో రూ.70 నుంచి రూ.80 వేల వరకు నగదు జమ అవుతుంది. పండగ పూట డీఏ, డీఆర్ఏ బకాయిలు జమ కావడంతో ఉద్యోగులతోపాటు రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలు ఆనందంలో మునిగిపోయాయి. సుమారు 5.70 లక్షల మంది ఖాతాల్లో ఈ నిధులను ఆర్థిక శాఖ జమ చేస్తోంది. ప్రభుత్వానికి, సీఎంకు ఉద్యోగ సంఘాలు సైతం కృతజ్ఞతలు తెలియజేశాయి. ఈ నిధుల జమపై ఏపీ

పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు స్పందించారు. పోలీసులకు రావాల్సిన సరెండర్ లీవులు, డీఏ ఎరియర్లను ప్రభుత్వం విడుదల చేసిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈసారి సంక్రాంతి పండుగను తామందరం చాలా సంతోషంగా జరుపుకుంటామని చెప్పారు. గతంలో సీఎం చంద్రబాబును కలిసి సరెండర్ లీవులకు సంబంధించిన నగదు విడుదల చేయాలని కోరగా.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. తమకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పోలీసులు అందరి తరపున కృతజ్ఞతలతోపాటు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు ఏపీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు. అలాగే ఈ నిధులు విడుదలకు సహకరించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోమ్ మంత్రి అనితతోపాటు డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకి ఈ సందర్భంగా శ్రీనివాసరావు కృతజ్ఞతలు చెప్పారు.

## మోడీ సంక్రాంతి, మాఘబిహు శుభాకాంక్షలు

మొదటి పేజీ తరువాయి..

జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పొంగల్ పర్వదినం సందర్భంగా తమిళనాడు ప్రజలకు కూడా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పండగ రైతులు, వారి కుటుంబాల జీవితాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఈ పండగ మనల్ని పోషించే వారికి కృతజ్ఞతలు తెలియజేయడం, తద్వారా మన సమాజాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజలు ఆత్మవిశ్వాసం, ఆశావాదాన్ని కలిగివుండాలని పేర్కొన్నారు. ఈసంవత్సరం ప్రజలందరికీ శ్రేయస్సు, సానుకూలత మరియు మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని తెలిపారు.

## రాష్ట్రప్రజలకు చంద్ర బాబు సంక్రాంతి శుభాకాంక్షలు

మొదటి పేజీ తరువాయి..

చేరుకుని సందడి చేస్తున్నారు. నారా ఫ్యామిలీతోపాటు నందమూరి కుటుంబం సైతం చంద్రబాబు స్వగ్రామం వెళ్లి ఆనందంగా గడుపుతున్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు సీఎం చంద్రబాబు. 'సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర పర్వదినం మకర సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. విశిష్టమైన ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పాడిపంటలతో పల్లె సీమలు మరింత కళకళలాడాలని, ఆధునికతను సంతరించుకున్నప్పటికీ, మన సంప్రదాయాలను మరచిపోకుండా పాటించాలని కోరుకుంటున్నాను. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా రైతన్నలు ఆనందంగా ఉండాలని, కష్టజీవులు శ్రమకు తగిన ఫలితం పొందాలని, అందుకు అనువైన పథకాలతో ప్రభుత్వం మరింత బాధ్యతతో వ్యవహరిస్తుందని హామీ ఇస్తున్నాను. సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ మరొక్కమారు అందరికీ శుభాకాంక్షలు' అని సీఎం చంద్రబాబు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ ద్వారా సందేశమిచ్చారు.

## పల్లెల్లో అంతటా సంక్రాంతి శోభ

మొదటి పేజీ తరువాయి..

ఉన్నచోట రోజూ పండుగే అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతి పండుగ నాడు ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని పవన్ కోరారు.

## మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

మొదటి పేజీ తరువాయి..

మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబరాలు

మొదటి పేజీ తరువాయి..

మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అని అంటారు. ఈ పండుగకు సరిగ్గా ఒక రోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు. అలాగే భోగి రోజు సాయంకాలం సమయంలో బొమ్మల కొలువును కూడా జరుపుతారు. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉత్సాహంగా భోగి సంబరాల్లో పాలుపంచుకున్నారు. విజయవాడలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వివాన్ గేటెడ్ కమ్యూనిటీలో అత్యంత వైభవోపేతంగా భోగి సంబరాలు నిర్వహించారు. అటు ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో భోగి సంబరాలు అంబరాన్నంటాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో భోగి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వగ్రామం సొంత ఇంటి వద్ద భోగి పండుగ నేపథ్యంలో టెంకాయ, అరటి ఆకులతో ప్రత్యేక తోరణాలతో అలంకరించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం పెదఅమిరంలో ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు నివాసం వద్ద భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సభాపతి భోగి మంటలు వెలిగించారు. ఏలూరూ సమీపంలోని దుగ్గిరాలలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే. ఆపై భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. విశాఖపట్నంలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో మహా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భోగి మంటలు వేశారు. ఈ వేడుకల్లో పెద్దఎత్తున స్థానికులు పాల్గొన్నారు. ఈనెల 9 నుంచి 16 వరకు కాలేజీ గ్రౌండ్స్‌లో మహా సంక్రాంతి సంబరాలు జరుగనున్నాయి. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా సెట్టింగ్స్, సాంప్రదాయ బద్ధమైన నృత్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. నెల్లూరు జిల్లాలో పెద్దఎత్తున భోగి సంబరాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన భోగి సంబరాల్లో మంత్రి నారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజలతో కలిసి భోగి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. ప్రజలందరూ అష్టయిశ్వర్యాలతో తులతూగాలని మంత్రి ఆకాంక్షించారు. విజయవాడలో భోగి మంటలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. వాడ వాడలా తెల్లవారుజాము నుంచే ప్రజలు భోగి మంటలు వేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు నిర్వహించారు. ఎంపీ శాస్త్రోక్తంగా పూజలు చేసి భోగి మంటలు వెలిగించారు. ఈ వేడుకల్లో టీడీపీ



నేతలు గద్దె అనురాధ, బొప్పన భవకుమార్ తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో జగన్ ఫొటోతో ముద్రించిన పాస్ పుస్తకాలను భోగి మంటల్లో వేశారు టీడీపీ నేతలు. గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలతో తెలుగు మహిళలు సందడి చేశారు. విజయవాడ గొల్లపూడిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. వేడుకలలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్, స్థానిక నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆస్తి పత్రాలపై గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఫొటోతో

రూపొందించిన జీవో కాపీలను స్థానిక రైతులు, మంత్రి, ఎమ్మెల్యే కలిసి భోగి మంటలలో వేసి తగలబెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రపంచమంతా గుర్తిస్తోందన్నారు. వైసీపీ నాయకులకు రాష్ట్రంలో అభివృద్ధి కనిపించకపోవడం సిగ్గుచేటు అంటూ మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు హోంమంత్రి అనిత. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మంత్రి నివాసం వద్ద కుటుంబ సమేతంగా భోగి వేడుకలో అనిత పాల్గొన్నారు. భోగి పర్వదినం సందర్భంగా హోంమంత్రి నివాసం కోలాహలంగా మారింది. సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా భోగి వేడుకలు నిర్వహించారు. భోగి పండుగ వ్యవసాయ సంస్కృతికి ప్రతీకగా, రైతు జీవితంతో విడదీయరాని పండుగ అని



అనిత అన్నారు. పాత కష్టాలను వదిలి.. కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ భోగి పండుగ రాష్ట్ర ప్రజలకు మంచి ఫలితాలు తీసుకురావాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ పాలన సాగిస్తున్నారని హోం మంత్రి పేర్కొన్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఆమె భోగి మంటలు వేసి సందడి చేశారు. అనంతరం గో పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో ఏర్పాటు చేసిన కేరళ డప్పులను మంత్రి అనిత కొద్దిసేపు వాయించి అందరిలో ఉత్సాహం నింపారు

## ఉత్సాహంగా సాగిన కైట్ ఫెస్టివల్

### పరేడ్ గ్రౌండ్‌లో సందడిగా ఎగిరిన పతంగులు

### నోరూరించేలా స్వీట్ స్టాల్స్

**హైదరాబాద్,జనవరి14 :** సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ వేదికగా 'అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ 2026' ప్రారంభమైంది. రంగురంగుల పతంగులతో భాగ్యనగర ఆకాశం ఒక అద్భుతమైన కాన్వాస్‌లా మారిపోయింది. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలో ప్రపంచం నలుమూలల నుంచి కైట్ ఫ్లయర్స్ తరలివచ్చారు. రష్యా, పోర్చుగల్, సింగపూర్, శ్రీలంక, థాయిలాండ్, ఉక్రెయిన్, వియత్నాం, జపాన్, ఇటలీ, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా వంటి 19 దేశాల నుండి 40 మంది నిపుణులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. అలాగే భారత దేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ స్థాయి కైట్ ప్లేయర్స్ పాల్గొని వైవిధ్యమైన పతంగులను ఎగురవేస్తున్నారు. భూమి నుండి ఆకాశానికి రంగురంగుల సందేశాలు పంపుతున్నారా అన్నట్టుగా గ్రౌండ్ అంతా పతంగులతో నిండి పోయింది. డాల్ఫిన్లు, కార్టూన్ క్యారెక్టర్లు, డ్రాగన్లు, భారీ ఆకారాల్లో ఉన్న గాలిపటాలు సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఇక్కడి ప్రజల ఉత్సాహం, ఆతిథ్యం అద్భుతం అని అంతర్జాతీయ ఫ్లయర్స్ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ఏడాది మరికొన్ని పతంగులతో పాటు ప్రత్యేక ఆకర్షణలు కూడా తోడయ్యాయి. అక్కడ వివిధ రాష్ట్రాల సంప్రదాయ మిఠాయిల స్టాల్స్ ఆహార ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. జనవరి 16 నుంచి 18 వరకు పరేడ్ గ్రౌండ్‌లో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్, అలాగే గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ ఫెస్టివల్ కూడా జరగనున్నాయి. ఇదిలావుంటే కైట్ ఫెస్టివల్‌కు తోడు స్వీట్ ఫెస్టివల్ కూడా అలరించింది. రకరకాల స్వీట్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

## ప్రయత్నాలు విఫలం అయినా..ప్రార్థనం విఫలం కావు

### ఎక్స్‌లో డికె శివకుమార్ ఆసక్తికర పోస్ట్

### కన్నడ రాజకీయాల్లో మరోమారు ఆసక్తికర చర్చ

బెంగళూరు,జనవరి14(ఆర్ఎన్ఎ): కర్ణాటకలో నాయకత్వ మార్పు జరుగనుందంటూ కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. 'ప్రయత్నాలు విఫలమైనప్పటికీ ప్రార్థనలు విఫలం కావు' అంటూ ఆయన చేసిన పోస్ట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని మైసూరులో మంగళవారంనాడు డీకే కలిశారు. ఈ నేపథ్యంలో ఆయన చేసిన తాజా పోస్ట్ ఆసక్తిని రేపుతోంది. శివకుమార్ పోస్ట్ కీలకమైన రాజకీయ సంకేతంగా రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడు తున్నారు. ముఖ్యమంత్రి కావాలనే తన ఆకాంక్షను డీకే శివకుమార్ చాలాకాలం క్రితమే వ్యక్తం చేశారు. అయితే దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని సిద్ధరామయ్య చెబుతూ వస్తున్నారు.

తమిళనాడు నుంచి రాహుల్ తిరిగి వస్తూ మైసూరు విమానాశ్రయంలో దిగినప్పుడు డీకే శివకుమార్, సిద్ధరామయ్యతో ఆయన వేర్వేరుగా కొద్దిసేపు ముచ్చటించారు. రాహుల్ తమిళనాడులోని నీలగిరి జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి ఢిల్లీకి వెళ్తూ మైసూరులో ఆగారు. అయితే ముగ్గురు నేతలు మధ్య ఎలాంటి సంభాషణలు జరిగాయనేది మాత్రం బయటకు రాలేదు. గత నెలలో రాహుల్‌ను కలిసేందుకు శివకుమార్ ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదు. శివకుమార్ బుధవారంనాడు షేర్ చేసిన పోస్ట్ వెనుక ఉద్దేశం ఏమిటనేది ఆసక్తికరంగా మారింది. డీకేను కొద్ది కాలం ఆగాల్సిందిగా రాహుల్ గాంధీ చెప్పి ఉండవచ్చని, దీనిపై సమగ్రంగా చర్చించేందుకు త్వరలోనే ఇద్దరినీ ఢిల్లీకి పిలుస్తానని రాహుల్ సూచించి ఉండవచ్చని చెబుతున్నారు. అయితే రాహుల్‌తో సంభాషణల్లో ఎలాంటి రాజకీయ ప్రస్తావన చోటు చేసుకోలేదని సిద్ధరామయ్య తెలిపారు. పార్టీలో ఎలాంటి అసమ్మతి లేదని, ఊహాగానాలన్నీ మీడియా సృష్టేనని అన్నారు. 2023 మేలో ఎన్నికల ఫలితాల అనంతరం సీఎం పోస్టు విషయంలో సిద్ధరామయ్య, డీకే మధ్య గట్టిపోటీ తలెత్తింది. అయితే అధిష్ఠానం డీకేకు నచ్చచెప్పి ఆయనను ఉప ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. అయితే రొటేషనల్ పద్ధతిలో సీఎం పదవిని పంచుకునేందుకు ఒక రాజీ ఫార్ములా అప్పట్లో కుదిరిందనే ప్రచారం జరుగుతోంది. ఆ ప్రకారం సిద్ధూ రెండున్నరేళ్ల పాలన అనంతరం డీకే ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఈ ఒప్పందం జరిగినట్టు పార్టీ అధికారికంగా ఇంతవరకు ధ్రువీకరించలేదు.

## శబరిగిరులపై మకరజ్యోతి దర్శనం

### మార్మోగిన స్వామి శరణం నామస్మరణం

### పులకించిపోయిన అయ్యప్ప భక్తులు

**తిరువనంతపురం,జనవరి14 :** శబరిగిరులపై మకర జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణల మధ్య మకర జ్యోతిని అయ్యప్ప మాలధారణలో ఉన్న స్వాములు భక్తి తన్మయత్వంతో దర్శించుకున్నారు. జనవరి 14వ తేదీ మకర సంక్రాంతి సందర్భంగా సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల మధ్య మకర జ్యోతి దర్శనమిచ్చింది. అయితే ఈ సారి మకరవిలక్కు ఉత్సవాలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. కేరళ హైకోర్టు ఆదేశాలతో దర్శన కోటాపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దాంతో పోలీసులు పక్కాగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ మకర దర్శనం కోసం సన్నిధానం, పంబ, శబరిమల కొండ, నీలిమల ప్రాంతాలు అయ్యప్ప స్వాములతో కిక్కిరిసిపోయాయి. దాంతో బుధవారం ఉదయం 10గంటల తర్వాత పంబ నుంచి సన్నిధానానికి భక్తులను అనుమతించ లేదని సమాచారం. పంచగిరులు.. నీలిమల, కరిమల, శబరిమల, అప్పాచిమేడు, అలుదామేడు ప్రాంతాల్లో ఈ దివ్య జ్యోతి దర్శనం స్పష్టంగా కనిపించింది. దాంతో ఆయా ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. శబరిమలలో సంక్రాంతి పండగ వేళ.. పంచగిరులపై మకరవిలక్కు (మకర జ్యోతి)గా అయ్యప్ప స్వామి వారు దర్శనమిస్తారని భక్తులు ప్రగాఢ విశ్వాసం. గత కొన్ని శతాబ్దాలుగా ఈ ఆచారం కొనసాగుతోంది. దాంతో లక్షలాది మంది భక్తులు శబరిమలకు మకర సంక్రాంతి వేళ.. తరలివస్తారు. మరోవైపు ఈ రోజు అంటే.. బుధవారం మధ్యాహ్నం 3.13 గంటల నుంచి మకర సంక్రాంతి పుణ్యకాలం ప్రారంభమైంది. దీంతో స్వామివారికి మేల్ శాంతుల పేరిట తంత్రిలు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఇక జనవరి 12వ తేదీన పందళం రాజప్రసాదం నుంచి బయలుదేరిన స్వామివారి ఆభరణాలు ఈ రోజు సాయంత్రం 5.20 గంటలకు స్వామివారి సన్నిధికి చేరుకున్నాయి. వాటిని స్వామివారికి అలంకరించి.. మహదీపారాధన నిర్వహించారు. ఈ దీపారాధన అనంతరం పొన్నంబలమేడు కొండపై మకరజ్యోతి మూడుసార్లు దర్శనమిచ్చింది. అంటే సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల వరకు అంటే పావుగంట మధ్య మూడుసార్లు స్వామివారు దీప రూపంలో దర్శనమిచ్చారు. జనవరి 19వ తేదీ వరకు స్వామివారి దర్శనం కొనసాగనుంది. ఆ మరునాడు అంటే జనవరి 20వ తేదీ ఆలయాన్ని మూసివేయనున్నారు.

## 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన

### సిపిఐ మహాసభలకు రేవంత్ హాజరు

ఖమ్మం,జనవరి14(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహసభల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్, రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగంగా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు పరిశీలించారు.

## రైలు నుంచి కిందపడి ఆర్మీ జవాన్ మృతి

వరంగల్,జనవరి14(ఆర్ఎన్ఎ): రైలు ప్రయాణంలో ప్రమాదవశాత్తు జారిపడి భారత సైన్యంలో సుబేదార్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన వరంగల్ జిల్లాలో చోటుచేసుకుంది. వరంగల్ జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడుకి చెందిన సంతోష్

కుమార్ (48) పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఇండియన్ ఆర్మీ సుబేదార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 12వ తేదీన ఆయన న్యూఢిల్లీ నుంచి చెన్నై వెళ్లే అండమాన్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 16032)లో ప్రయాణిస్తున్నారు. అదే రోజు రాత్రి 10:40 గంటల సమయంలో రైలు కేసముద్రం- ఇంటికన్నె రైల్వే స్టేషన్ల మధ్యకు రాగానే సంతోష్ కుమార్ ప్రమాదవశాత్తు రైలు నుండి కిందకు జారిపడ్డారు. ఈ ప్రమాదంలోఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. రైల్వే అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు వరంగల్ రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుని వద్ద లభించిన ఫోన్ నంబర్ల ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసి, మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీకి తరలించి దర్యాప్తు చేపట్టారు.

# 17న సాయుధ పోరాట అమరుల సంస్మరణ సభ

- మచ్చా వీరయ్య జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ
- విలేకరుల సమావేశంలో మచ్చా విద్యాసాగర్




**ఖమ్మం బ్యూరో ,(చట్టం న్యూస్) జనవరి 14 :** తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ అమరులు మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తి ల 77వ సంస్మరణ సభ ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు మచ్చా విద్యాసాగర్ తెలిపారు.
ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సమ సమాజ నిర్మాణం కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 1949 జనవరి 17న ఆనాడు నెహ్రూ సైన్యం కాల్చి చంపారని, ఈ పోరాటంలో మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తి లు అమరులు అయ్యారని తెలిపారు. వారి జ్ఞాపకార్థం 77వ సంస్మరణ సభ ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో ఉదయం 9 గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ త రాష్ట్ర కార్యదర్శి పోటురంగారావు ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఏపీ అధికార ప్రతినిధి ఐఎఫ్ టు ప్రసాద్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మచ్చ సూర్యనారాయణ , చావా రమేష్, దురుసోజు రమేష్ తో పాటు అనేకమంది అతిధులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఎన్ తిర్మల్ చే రచించిన మచ్చ వీరయ్య జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. గోకనపల్లిలో జరిగే సంస్మరణ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ విలేకరుల సమావేశంలో మోడెం వెంకన్న, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మచ్చ సూర్యనారాయణ, అడ్వకేట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహణ




**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) జనవరి 14 :** ఖమ్మం నగరం 31వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దండగల రాంబాబు ఆధ్వర్యంలో సంక్రాంతి పండగను పురస్కరించుకుని డివిజన్ పరిధిలో మహిళల కోసం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతిగా చీరలు అందజేశారు. అలాగే ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా వరుసగా కుక్కర్, మిక్సీ, గ్రైండర్లను విజేతలకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు గుండాల కృష్ణ హాజరై మాట్లాడారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ--- నాయకులు గెలిచినా ఓడినా ప్రజల మధ్యనే ఉండాలని, ప్రజల సేవే రాజకీయాల లక్ష్యమని అన్నారు. 31వ డివిజన్లో కార్పొరేటర్గా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినప్పటికీ దండగల రాంబాబు ప్రజలతో మమేకమై నిరంతరం సేవ చేస్తున్నారని ప్రశంసించారు.స్వర్గీయ ఎన్.టి. రామారావు చెప్పిన "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అన్న మాటలను ఆచరణలో పెట్టుకుంటూ రాంబాబు ప్రజాసేవ చేస్తున్నాడని పేర్కొన్నారు. భవిష్యత్తులో మళ్లీ కార్పొరేటర్గా పోటీ చేసే అవకాశం వస్తే, ప్రజలందరూ మద్దతు ఇచ్చి ఆయనను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముక్కాల రాజేష్, యర్రా అప్పారావు, నవీన్, నగర ప్రచార కార్యదర్శి షకిన, ఉస్మాన్, 31వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




అడ్డుమండ పంచాయతీ, హుకుంపేట మండలం, అరకు నియోజకవర్గం
అరకు పార్లమెంట్ సభ్యురాలు గౌరవనీయులు శ్రీమతి డా. గుమ్మ తనూజ రాణి గారు ఈరోజు తమ స్వగ్రామ పంచాయతీ అయిన అడ్డుమండ గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ వీధి దీపాలు ,డ్రైనేజీలు మరియు ప్రహరీ గోడ వంటి అభివృద్ధి పనులను పూర్తి చేసి, అధికారికంగా ప్రారంభించారు.
గ్రామ అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాల ద్వారా గ్రామానికి మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని, ప్రజలకు భద్రతతో కూడిన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ గారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో చెట్టి వినయ్, సర్పంచ్ గుమ్మ శ్యామసుందరరావు, ఎంపీటీసీ చెట్టి మహేశ్వరావు, చెట్టి లక్ష్మణుడు, కింజడి అప్పారావు, వార్డు సభ్యురాలు ఉమాదేవి, కొర్ర భైరామూర్తి తదితర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.
గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎంపీ గారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఘనంగా భోగి సంబరాలు






**పెగడపల్లి జనవరి 15 ( చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని ఐతిపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు భోగి పండుగతో ప్రారంభమైనాయి. భోగి రోజున సూర్యోదయానికి ముందు నిద్రలేచి ఇంటి ముందు భోగి మంటలు వేయడం ఒక ఆచారం పాత వస్తువులను పనికిరాని సామాగ్రిని ఈ మంటలో వేయడం వెనుక లోతైన అర్థం ఉంది భోగి అంటే భోగభాగ్యాలను అనుభవించే రోజు అని అర్థం గత ఏడాదిలో మనకు ఎదురైన చేదు అనుభవాలను మనసులో ని చెడు ఆలోచనలను అగ్నిదేవునికి సమర్పించి పవిత్రమైన మనసుతో కొత్త జీవితాన్ని ప్రారంభించడమే ఈ పండుగ ఉద్దేశం. ఈ మంటల నుండి వచ్చే వేడి శీతాకాలంలో శరీరానికి శక్తినివ్వడమే కాకుండా చుట్టుపక్కల ఉన్న సూక్ష్మ క్రిములను కూడా నశింపజేస్తుంది. మహిళలు చిన్న పెద్ద వారు అంతా భోగి మంటలు వేసి ఘనంగా జరుపుకున్నారు భోగి పండుగ సంబరాలు చేసుకున్నారు.

## త్రివేణి విద్యార్థిని అభినందించిన డీఈవో



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) జనవరి 14 :** ఈనెల 7 8 9 తారీకుల్లో కామారెడ్డి పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో మన ఖమ్మం పట్టణానికి చెందిన త్రివేణి స్కూల్ విద్యార్థి హరి చరణ్ చేసినటువంటి ప్రాజెక్టు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సంపాదించింది, దీనికి సంబంధించి ఆ విద్యార్థిని ఆ విద్యార్థి గైడ్ టీజర్ అయినటువంటి సుధాకర్ ని అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ ని మన ఖమ్మం జిల్లా డీఈఓ మేడం అభినందించారు, ఇట్టి కార్యక్రమంలో ఏఎమ్ఓ ప్రభాకర్ రెడ్డి డిఎస్ఓ శ్రీనివాస్ మరియు ఎన్సిసి ఎంసిఎస్సి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు
--------------

## బూరుగుపల్లి లో బోర్ లను ప్రారంభించిన సర్పంచ్ సౌమ్య మహేష్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / జనవరి 14 ,( చట్టం బ్యూరో) :** బోయిన్ పల్లి మండలం లోని బూరుగుపల్లి గ్రామంలో పాత బోర్ లను రిపేర్ చేయించి బూరుగు పల్లి గ్రామ సర్పంచ్ సౌమ్య మహేష్ ఆధ్వర్యం లో ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్లేపల్లి చంద్రయ్య,వార్డు సభ్యులు అతికం రాజశేఖర్ గౌడ్, గౌతమి మహేష్,కొలుపుల మల్లేశం, కళ్లేపల్లి మమత తదితరులు పాల్గొన్నారు.



# గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కల్యాణోత్సవం






**పెగడపల్లి ,జనవరి 14( చట్టం న్యూస్) :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం పరిధిలో అయితుపల్లి గ్రామంలో శ్రీ రామాలయంలో భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రోజున ఉదయం 7 గంటలకు తిరుప్పావై సేవ 10:30 కు విశ్వక్సేన ఆరాధన వాసుదేవ పుణ్యాహవాచనం రక్షాబంధనం పురస్కరించుకొని అనంతరం శుభ ముహూర్తం ఉదయం గంటలు 11:30 నిమిషాలకు శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం రంగ రంగ వైభవంగా ఆలయ ప్రధాన అర్చకులు గోవిందుల కేదర స్వామి , లక్ష్మణాచారి ఆధ్వర్యంలో జరిగినది. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామస్తులు, గ్రామ పెద్దలు భక్తులు, చిన్నల పెద్దలు,పెద్ద సంఖ్యలో పాల్గొనున్నారు.

## ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేత



**భూదాన్ పోచంపల్లి ; జనవరి 14 (చట్టం ప్రతినిధి) :** మండల పరిధిలోని మెహర్ నగర్ గ్రామంలో సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా భోగి పండుగ పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ సిలువేరు లక్ష్మయ్య , మరియు పాలక వర్గం అందరు కలిసి మహిళ మణుల అందరికి ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన మహిళ సోదరీ సోదరీమణులకు ప్రథమ బహుమతి 3016, ద్వితీయ బహుమతి 2516, తృతీయ బహుమతి 2016 , చతుర్థి బహుమతి 1516, పంచమ బహుమతి 1016 భోగి పండుగ శు భ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రజలందరు సుక శాంతులతో ఉండి బోగి,సంక్రాంతి

## ఎత్తిపోతల పథకానికి బస్సు ఏర్పాటు చేసిన కూచిపూడి శ్రీనివాస్



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) జనవరి 14 :** మంత్రివర్యులు తుమ్మల. నాగేశ్వరావు తో ప్రారంభించబోయే మంచుకొండ ఎత్తిపోతల పథకానికి బస్సు ఏర్పాటు చేసి 58వ డివిజన్లోని ప్రజలను పెద్ద ఎత్తున తరలిస్తున్న 58 డివిజన్ జిల్లా యువ నాయకుడు కూచిపూడి. శ్రీనివాస్ చౌదరి

## ముగ్గుల పోటీ కి ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగండ్ల దీపక్ చౌదరి... తూంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) జనవరి 14 :** ఖమ్మం నగరం 39 డివిజన్ నందు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు టెలికాం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ షేక్ ఇమామ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీకి అతిధిగా ఆహ్వానించి నగర కాంగ్రెస్ అధ్యక్షులు. నాగండ్ల దీపక్ చౌదరి గారు పొంగులేటి శ్రీనన్న క్యాంప్ ఆఫీసు ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో కె కె సి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ ని శాలువాతో సత్కరించడం జరిగింది..



# సంక్రాంతితోనే ఉత్తరాయణం ప్రారంభం !

కాలగమనంలో మార్పును సూచించేదే సంక్రాంతి. చలికాం ముగిసిపోయి..వెచ్చని అడుగులు పడుతున్నాయన్న సంకేతం ఇచ్చేదే సంక్రాంతి. సూర్యుడు దక్షిణాయంనం నుంచి ఉత్తరాయణంలోకి పయనించేది కూడా సంక్రాంతి నుంచే. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఉత్తరాయణం పుణ్యకాలం మొదలవుతుంది. ఈ ఉత్తరాయణాన్ని దేవతలకు సంబంధించిన కాలంగా పరిగణిస్తారు. అందుకే ఈ కాలాన్ని ఆధ్యాత్మికంగా ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈరోజు నుంచి వివాహం, గృహప్రవేశం, నామకరణం, కొత్త వ్యాపారం వంటి ఇతర శుభ కార్యాలపై ఉన్న నిషేధం కూడా తొలగిపోతుంది. హిందువుల పండుగలు అన్నీ కానుగతిని బట్టి నిర్ణయించినవే. ఇందులో శాస్త్రీయతతో పాటు, బలమైన సందేశం ఉంది. పండగల వైశిష్ట్యం అంతాఇంతా కాదు. ప్రతి పండగ వెనక పరమార్థం ఉంది. వాటిని ఆరించే విధంగా చేస్తున్నవే పండగలు. సంక్రాంతి పండగ తెలుగు వారికి పెద్ద పండగే అయినా...దేశంలోని పలు ప్రాంతాల్లో దీనిని పలు రకాలుగా జరుపు కుంటారు. తెలుగు పంచాంగం ప్రకారం మకర సంక్రాంతి పండుగని సూర్యుడు రాశి మార్పు ఉత్తరాయణం ప్రారంభానికి సూచికగా భావిస్తారు. ఇదే రోజున శ్రీమహావిష్ణువుకు అంకితం చేసిన షట్తిల ఏకాదశి అరుదైన కలయిక ఏర్పడుతోందని చెబుతున్నారు పండితులు. ఈ ప్రత్యేక యోగంలో చేసే పవిత్ర స్నానం, దానధర్మాలు, పూజలు మామూలు రోజులు చేసే పూజాఫలం కంటే అనేక రెట్లు ఎక్కువ పుణ్యాన్ని ఇస్తుందని నమ్ముతారు. షట్తిల ఏకాదశి ఉండటం వల్ల ఈరోజుకు మరింత విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఏర్పడింది. తెలుగు రాష్టాల్లో మకర సంక్రాంతి పండుగకి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. హిందువులు ఈ సంక్రాంతి పండుగని పెద్ద పండుగగా జరుపుకుంటారు. అంతే కాకుండా ఆధ్యాత్మిక శుద్ధి, నూతన శక్తికి సంబంధించిన పండుగగా పరిగణిస్తారు. ఈ పండుగ వేళ పవిత్ర స్నానాలు, దానధర్మాలు, పూజలు, సూర్యారాధన వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణం ప్రారంభిస్తాడు. అలాగే హిందూ సంప్రదాయం ప్రకారం మకర సంక్రాంతి రోజు చేసే దానధర్మాలు, పుణ్య కార్యాలు, పరిహారాలు ఏడాది పొడవునా సుఖశాంతులు, సిరిసంపదలు, శ్రేయస్సు కలిగిస్తాయని నమ్మకం. ఈ సంక్రాంతి పండుగ రోజు సాధారణంగా ఇరుగు పొరుగు వారికి పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు ఇస్తారు. సంక్రాంతి పండుగ, మకర సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులకు.. గొబ్బెమ్మలకు.. హరిదాసుల పాటలకు.. బసవన్నల ఆటలకు.. నువ్వుల మిఠాయిలకు.. గాలిపటాలు ఎగరేయడానికి ఇలా ఎన్నో సంబరాలకు ప్రసిద్ధి. ఈ సంక్రాంతి పండుగను పంటల పండుగ అని.. అలాగే మార్పు తీసుకొచ్చే పండుగ అని కూడా అంటారు. అలాగే ఈ పండుగలు అనేవి మన వర్తమాన, భవిష్యత్తులను గుర్తుచేస్తూ.. స్పృహతో మలచుకోవాలి అనే విషయాలను గుర్తుచేస్తాయి. అంతే కాకుండా ఈ సంక్రాంతి పండుగ రోజున సూర్య భగవానుడిని నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో పూజించి నైవేద్యాలు సమర్పించడం వల్ల ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని పండితులు చెబుతారు. వేకువజామున లేచి తలంటుకుని స్నానం చేసి సూర్యభగవానుడికి నమస్కరించి అర్ఘ్యం వదలాల్సి ఉంటుంది. అంటే ఈ పండుగ రోజుల్లో స్నానం చేయకపోతే కనుక 7 జన్మల పాటు రోగాల బారిన పడి నిర్ధనుడై జీవిస్తాడని శాస్త్రంలో చెప్పారు. కాబట్టి పవిత్రమైన సూర్య సంక్రమణం సమయంలో స్నానం చేయడం ఎంతో శుభప్రదం. ఈ పండుగ మూడు రోజులు ఎంత పని ఉన్నా ఎలా ఉన్నా స్నానం మాత్రం తప్పకుండా చేసి శుచిగా ఉండాలి.ముఖ్యంగా ఈ
మూడు రోజులు తెల్లవారు జామున నిద్రలేచి సూర్యోదయం వేళ స్నానం చేసి సూర్య నమస్కారం చేస్తే ఎంతో పుణ్యప్రదం. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ రోజుల్లో ఆచరించే పూజలు, నోములు,బొమ్మల కొలువు ఎంతో ఆనందంతో పాటు సర్వ శుభాలను కలగజేస్తాయని నమ్మకం కలుగుతుంది.పంచభూతాలలో పరమాత్మను దర్శించగలిగి, జ్ఞానమనే చీకటి నుంచి వెలుగు మార్గాన పయనమే సంక్రాంతి సూర్యదేవుడికి ఫలపుష్పాదులను సమర్పించి పూజిస్తారు. సంవత్సరంలో పన్నెండు సంక్రాంతులు వచ్చినా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే కాలం పుణ్యపదమని నమ్మకం.ధనుర్మాసంలో వానలు తగ్గి భూమి పొడిగా ఉంటుంది. ఆవుపేడ కలిపిన నీటిని చల్లి ముగ్గులు పెడితే కంటికి ఇంపుగా ఉండడమే కాకుండా పురుగులు, విష కీటకాలు ఇంట్లోకి రావు. సున్నంతో పెట్టిన ముగ్గులు, గడపలు, గొబ్బెమ్మలకు పెట్టిన పసుపు కుంకుమలు ఇంటికి శోభనివ్వడమే కాకుండా పసుపు సూక్మజీవు లను నశింపజేస్తుంది. హరిదాసులు, నందీశ్వరుడినే నాట్యమాడించే గంగిరెద్దుల వారు ఇచ్చినది తీసుకుని సంతృప్తిగా వెళ్లడం దానగుణాన్ని పెంపొందిస్తుంది. క్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, సన్నిహితుల కోసం సంప్రదాయ వంటలు తయారు చేస్తారు. సాధారణంగా సంక్రాంతి నైవేద్యాలలో కట్టుపొంగలి, చక్కెర పొంగలి ఉంటాయి. పొంగలిలో ఉపయోగించే పెసరపప్పు, మిరియాలు, జీలకర్ర, అల్లం శ్లేష్మాన్ని పోగొట్టి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. నెయ్యి శరీరానికి పుష్టిని, ఎముకలకు బలాన్ని ఇస్తుంది. తెల్లవారు జామునే లేవడం, స్నానం, భగవంతుని ప్రార్థించడం, పూజ, నైవేద్యాలు, ఆరోగ్య కారకం. పార్వతి దేవి శివుని భక్తగా పొందడానికి తపస్సు చేసి పూజించి.. పెసరపప్పు, బియ్యం, నెయ్యి కలిపి వండిన పొంగలిని వివేచన చేసినట్లు పురాణ కథనం.

## పడిపోయిన టమోటా ధరలు

**మదనపల్లె మార్కెట్‌లో కిలో 25కే విక్రయం**



మదనపల్లె,జనవరి14(ఆర్ఎన్ఎ):మదనప్లలెలో కిలో టమోటా రూ.25కు పడిపోయాయి. మంగళ వారం మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌కు 90 మెట్రిక్ టన్నుల టమోటా మాత్రమే వచ్చాయి. వాటిలో పది కిలోల మొదటి రకం టమోటాలు రూ.250, రెండో రకం రూ.230, మూడో రకం రూ.200లతో వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేశారని మార్కెట్ సెక్రటరీ జగదీష్ తెలిపారు. పదిరోజుల క్రితం కిలో టమోట రూ.50 పలుకగా, వారం రోజులుగా రేట్లు రోజు రోజుకు తగ్గు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పతనం కావడంతో కనీసం పంటలు వేసేందుకు ఖర్చు చేసిన పెట్టుబడి కూడా రావడం లేదని, ధరలు ఇలాగే కొనసాగితే వ్యవసాయం చేయకుండా మానేయడమే మేలని రైతులు అంటున్నారు. మార్కెట్ యార్డులో ధరలు పతనం కాగా బహిరంగ మార్కెట్‌లో మాత్రం టమోటా ధరలు అకాశాన్నంటు తుండడంతో వినియోగదారులు బేంబేలెత్తుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో మొదటి రకం కిలో టమోటా రూ.50 పలుకుతుండడం గమనార్హం. మరికొన్ని చోట్ల ఈ ధర మరింత ఎక్కువగా తీసుకుంటున్నారు. ఈ ధరలవల్ల పంట పండించే రైతు తీవ్రంగా నష్టపోతుండగా వ్యాపారులు మాత్రం అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు బాట ధర కల్పించేలా చర్యలు తీసుకోవాల్సి కోరుతున్నారు.

## విభిన్నంగా లెఫ్ పార్టీల భోగి

**భోగిమంటల్లో లేబర్ కోడ్స్ తగులబెట్టిన నేతలు**

విజయవాడ,జనవరి14(ఆర్ఎన్ఎ): లెఫ్ట్ పార్టీ నేతలు విభిన్నంగా భోగి మంటలు వేశారు. కార్మికులకు నష్టం చేకూర్చేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను తక్షణం రద్దు చేయాలంటూ సిపిఎం రాష్ట్ర కమిటీ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘాలు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. కార్మికులకు నష్టం చేకూర్చే కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ ప్రతులను భోగి మంటల్లో దగ్ధం చేస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

# మహిళా ఐఏఎస్‌పై అసత్య కథనాలు

- **అందుకే చట్టప్రకారం విలేకర్ల అరెస్ట్**
- **విచారణకు రమ్మంటే పారిపోతే ఎలా**
- **రాత్రికి రాత్రే ఫ్లైట్ టిక్కెట్ బుక ÷- చేసుకుని పరారీ**
- **అందుకే ఇద్దరిని అరెస్ట్ చేశాం..వివరాలు త్వరలో వెల్లడిస్తాం**
- **మీడియాతో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్**




హైదరాబాద్,జనవరి14(ఆర్ఎన్ఎ): ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యవహారంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల అరెస్టుపై సీపీ స్పందించారు. మీడియా ప్రతినిధులు విచారణకు సహకరించాలన్నారు. నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తాం. ఓ టీవీ ఛానెల్ సీఈవో ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. పిలిస్తే.. విచారణకు రావాలి కదా అంటూ.. రిపోర్టర్లు ఎందుకు పారిపోతున్నారని అన్నారు.అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నాం. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నారు. అందుకే వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నాం.త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం అంతా చట్ట ప్రకారమే చేస్తాం. చట్టం తనపని తాను చేసుకుపోతుందని సజ్జన్నార్ అన్నారు. ప్రజా జీవితంలో విమర్శలు సహజం. విమర్శలు సహేతుకంగా ఉండాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే అవుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారని నిలదీసారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి. సీఎంపై అవమానకర వార్తలు వేయడంతో మరో కేసు నమోదైంది. ఈ రెండు కేసులకు సంబంధించి సిట్ విచారణ జరుపుతోందని సీపీ తెలిపారు.

# మహిళపై ఉద్దేశ్యపూర్వక దుష్ప్రచారం

**వ్యక్తిగత దాడులు...చరిత్ర హననం....అసభ్య వ్యాఖ్యలు**

**మహిళల అవమానాన్ని సహించేది లేదు**

**ఎక్స్ వేదికగా సజ్జన్నార్ ఘాటు వ్యాఖ్యలు**

హైదరాబాద్,జనవరి14(ఆర్ఎన్ఎ): తెలంగాణలో మహిళా ఐఏఎస్ అధికారిపై అసభ్యకర కథనాలు ప్రసారం ఘటన తీవ్ర దుమారాన్ని రేపుతోంది. మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచిన కేసును విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిట్‌ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ నడువనుంది. ఇదిలా ఉండగా.. మహిళా అధికారిపై అసత్య కథనాలు ప్రసారం చేయడంపై సీపీ సజ్జనార్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరమని అన్నారు. ఇకపై మహిళలను అవమానిస్తే సహించేది లేదని సీపీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'మహిళలపై విమర్శ కాదు.. దుష్ప్రచారం నేరం. ప్రజా జీవితంలో విమర్శలు సహజమే. కానీ మహిళలపై వ్యక్తిగత దాడులు, చరిత్ర హననం, అసభ్య వ్యాఖ్యలు విమర్శలు కావు.. అవి క్రూరత్వం. ప్రభుత్వ ఉద్యోగి అయినా, ప్రైవేట్ ఉద్యోగి అయినా, గృహిణి అయినా మహిళ గౌరవం అపరిమితం. టీవీ చర్చలు, సోషల్ మీడియా పోస్టులు, వార్త కథనాల పేరుతో మహిళలపై దూషణలు అసహ్యకరం. నేడు ప్రతి పనిలో మహిళలు ముందువరుసలో నాయకత్వం వహిస్తున్నారు. పాలన, పోలీసు శాఖ, శాస్త్ర రంగం, మీడియా సహా ప్రజాజీవితంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇల్లు-ఉద్యోగం రెండింటినీ సమతుల్యం చేస్తున్నారు మహిళలు. కనిపించని బాధ్యతలతో కుటుంబాన్ని నడుపుతూ.. సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్న మహిళలపై దాడులు ప్రగతిపై దాడులే. భారతీయ సంప్రదాయం చెబుతున్న సందేశం ప్రకారం 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః' .. మహిళలకు గౌరవం ఉన్న చోటే సుభిక్షం ఉంటుంది. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరం. వ్యక్తిగతంగా దెబ్బతీయడం, ప్రతిష్ఠను నాశనం చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. మహిళలను గౌరవించని సమాజం భవిష్యత్తును కోల్పోతుంది. ముందుండి నడిపిస్తున్న మహిళలను కించపరచడం దేశానికే నష్టం. స్పష్టమైన సందేశం ఒక్కటే.. మహిళలపై అవమానం, వివక్ష, చరిత్ర హననం ఇక సహించబోము. ది ఫ్యూచర్ ఈజ్ ఫీమేల్.. ఆ భవిష్యత్తు గౌరవంతోనే నిర్మితమవుతుంది..

# ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ దుర్మార్గం

**పండగపూట కక్షసాధింపు చర్యలు తగవు**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**



హైదరాబాద్,జనవరి14(ఆర్ఎన్ఎ): ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. పాలన చేతగాని సర్కారు.. పండగ పూట జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగటం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ రాజకీయ వికృత క్రీడల్లో తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టులను బలి చేస్తారా అని మండిపడ్డారు. ఇళ్లల్లో చొరబడి అర్ధరాత్రి వేళ అరెస్టులు చేయడానికి వాళ్లేమైన తీవ్రవాదులా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వరుస అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దాడి అని ఆరోపించారు. తెలంగాణ జర్నలిస్టుల ఆత్మగౌరవంపై పని గట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రత్యక్ష దాడి అని అన్నారు. జర్నలిస్టుల అరెస్టులు, మీడియా- డిజిటల్ మీడియాపై సిట్లతో ఎవర్ని కాపాడుతున్నారు? ఎవరిని వేటాడుతున్నారు? అని ప్రశ్నించారు. మీ స్వార్థ రాజకీయాల కోసం ప్రజాస్వామ్య హననానికి పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. ఇదేనా నీ ప్రజాపాలన? ఇదేనా మీరు చెప్పిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ? అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టర్లు పరిపూర్ణచారి, సుధీర్‌లను మంగళవారం రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబంతో విదేశాలకు వెళ్తుండగా దొంతు రమేశ్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్టు చేయగా.. మరో ఇద్దరు రిపోర్టర్లను సైతం అదుపులోకి తీసుకున్నారు. మహిళా ఐఏఎస్, మంత్రి వార్త వ్యవహారంలో ఎన్టీవీ న్యూస్ ఛానల్‌పై చర్యలకు సిద్ధమైన తెలంగాణ ప్రభుత్వం.. ఈ మేరకు జర్నలిస్టులను అరెస్టు చేశారు.

----------

# సంగారెడ్డి జిల్లాలో దారుణం

**ఉరితాళ్లుగా చైనా మాంజా**

**బైకర్ మెడకు తగిలి కోసుకున్న మెడ**

**తీవ్రగాయంతో మృతి చెందిన వ్యక్తి**

**సంగారెడ్డి,జనవరి14(ఆర్ఎన్ఎ):** సంగారెడ్డి మండలం పసల్వాడి గ్రామంలో భయానక ఘటన చోటుచేసుకుంది. చైనా మాంజా మెడకు తగిలి గొంతు కోసుకుపోవడంతో ఓ ద్విచక్రవాహనదారుడు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని బిహార్ కి చెందిన అద్వైక్‌గా గుర్తించారు పోలీసులు. కొంతకాలంగా అతడు పసల్వాడిలోని ఓ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం అతను బైక్‌పై వెళ్తుండగా చైనా మాంజా రోడ్డుకు అడ్డంగా వెళాడుతోంది. అది కంటికి కనిపించకపోవడంతో ఒక్కసారిగా అతని గొంతుకు చుట్టుకుని కోసేసింది. ఈ ప్రమాదంలో తీవ్ర రక్తస్రావంతో బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. మాంజా గొంతుకు లోతుగా కోసుకోవడంతో అద్వైక్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. చైనా మాంజా వల్ల మనుషులు, పక్షులు, జంతువులు తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని ఇప్పటికే నిపుణులు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ చైనా మాంజా విక్రయాలు కొనసాగుతుండటంతో అనేక మంది గాయపడుతున్నారు. కాగా.. తెలంగాణలో చైనా మాంజా విక్రయం, వినియోగం, రవాణా పూర్తిగా నిషేధించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో పోలీసులు ముమ్మరంగా దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో రూ.1.24కోట్ల విలువైన చైనా మాంజా స్వాధీనం చేసుకున్నారు. చైనా మాంజా విక్రయిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసిన పోలీసులు దాదాపు 143 మందిని అరెస్టు చేశారు. వేలాదిగా బాబిన్లను పట్టుకున్నారు. అటు సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లోనూ పోలీసులు తనిఖీలు చేసి.. చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. చైనా మాంజాను పూర్తిగా నిషేధించాలని.. ఎక్కడైనా ఈ మాంజాను విక్రయించినా, వినియోగించినా సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## కర్నాకటలోనూ చైనా మంజా పంజా

**బైక్‌పై వెళుతుండగా చుట్టుకున్న మంజా తీవ్ర రక్త స్రావతంతో అక్కడిక్కడే మృతి**

బెంగళూరు,జనవరి14(ఆర్ఎన్ఎ): చైనా మాంజా యమ పాశంగా మారి దేశవ్యాప్తంగా అనేక మందిని బలి తీసుకుంటోంది. తాజాగా కర్ణాటకకు చెందిన ఓ బైకర్ ఈ మాంజా కారణంగా దుర్మరణం చెందారు. బీదర్ జిల్లా తలమడగి వంతెన సమీపంలో ఈ ఘటన జరిగింది. బాధితుడిని సంజు కుమార్ హాళసమణిగా గుర్తించారు. హాళసమణి బైక్ డ్రైవ్ చేసుకుంటూ వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఆయన మెడకు మాంజా చుట్టుకోవడంతో కోసుకుపోయి గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావమైంది. ఆయన తన కూతురికి ఫోన్ చేసి సమాచారం అందించే ప్రయత్నంలో ఉండగానే కుప్పకూలిపోయారు. చుట్టుపక్కల వారు గాయాలకు కర్చీఫ్‌లను అడ్డుపెట్టి రక్తస్రావాన్ని ఆపే ప్రయత్నం చేశారు. మరికొందరు అంబులెన్స్‌ను పిలిపించారు. అయితే, బాధితుడిని ఆసుపత్రికి తరలించే క్రమంలోనే కన్నుమూశారు. హాళసమణి మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆయన కుటుంబసభ్యులు ఆరోపించారు. అంబులెన్స్ సకాలంలో వచ్చి ఉంటే ఆయన ప్రాణాలతోనే ఉండి ఉండేవారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ జాప్యమే ఆయన ప్రాణాలను తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన ప్రాంతంలో మృతుడి బంధువులు, స్థానికులు ధర్నాకు దిగారు. ఎమ్జ్గ÷న్సీ సర్వీసులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చైనా మాంజాపై నిషేధాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. ఇక ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు. మకర సంక్రాంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా గాలిపటాలను ఎగురవేయడం సంప్రదాయంగా వస్తున్న విషయం తెలిసిందే. అయితే, గాలిపటాల కోసం సాధారణ మాంజాలకు బదులుగా కొందరు చైనా మాంజాలను వినియోగించడంతో ప్రమాదాలు ఎదురవుతున్నాయి. విద్యుత్ స్తంభాలు, వైర్ల నుంచి వేల్లాడే మాంజాలు వాహనదారులకు చుట్టుకుని ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా టూవీలర్స్‌పై ప్రయాణించే వారికి ఇవి యమ పాశాలుగా మారుతున్నాయి.

---------------

# భారీ పిడకల మాలతో భోగి మంటలు

**కోనసీమ జిల్లా రంగాపురంలో 20వేల పిడకల మాల**

**ఊరంతా కలసి ఆనందోత్సాహాలతో భోగి మంటలు**

కోనసీమ,జనవరి14(ఆర్ఎన్ఎ): తెలుగువారు జరుపుకునే పెద్ద పండుగల్లో సంక్రాంతి ఒకటి. తెలుగువారు మూడు రోజుల పాటు ఈ పండుగను జరుపుకుంటారు. ముఖ్యంగా మొదటి రోజు నిర్వహించే భోగి ప్రత్యేకమనే చెప్పుకోవాలి. తెల్లవారుజామునే అభ్యంగ స్నానమాచరించి.. ఆవు పేడతో చేసే పిడకలను భోగి మంటల్లో వేస్తారు. చిన్నా పెద్దా అంతా కలిసి భోగి మంటల చుట్టూ తిరుగుతూ ఆడిపాడుతూ ఉత్సాహంగా గడుపుతారు. ప్రతి ఇంటి ముంగిళ్లలో భోగి మంటలు దర్శనమిస్తాయి. ఇంట్లోని పాత, ఉపయోగంలో లేని వస్తువులను భోగి మంటల్లో వేస్తే శుభం కలుగుతుందని ప్రజలు విశ్వసిస్తారు. ఇదిలా ఉండగా.. భోగి పండుగను పురస్కరించుకుని అంబేడ్కర్ కోనసీమలో రూపొందించిన భారీ భోగి దండ అందరినీ ఆకట్టుకుంటోంది. అమలాపురంలోని రంగాపురం గ్రామస్థులు ఈ భోగి మాలతో సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించారు. దాదాపు 20 వేల పిడకలతో 1000 అడుగుల భారీ భోగి దండను తయారు చేశారు గ్రామస్థులు. ఆ ఊళ్లోని విశ్వనాథ రాజు కుటుంబం.. స్థానికులతో కలిసి ఆవు పేడతో 20 రోజుల పాటు శ్రమించి ఈ హారాన్ని తయారు చేసింది. తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు తెలియ జేసేందుకు గత ఆరేళ్లుగా భారీ భోగి దండలను గ్రామస్థులు తయారు చేస్తున్నారు. ఆరేళ్ల క్రితం 400 అడుగులతో మొదలైన భోగి దండ తయారీ నేడు 1000 అడుగులకు చేరిందని ఆ ఊరి ప్రజలు వివరించారు. సుమారు అర కిలోమీటర్ మేర ఉన్న ఈ భారీ భోగి మాలను గ్రామస్థులతో కలిసి విశ్వనాథరాజు కుటుంబ సభ్యులు భోగి మంటలో వేశారు. ఈ మాలను మంటలో వేసేందుకు తరలివచ్చిన వారితో ఈ ఊళ్లో సందడి వాతావరణం నెలకొంది. ప్రస్తుతం.. ఈ భారీ భోగి దండ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.
మరోవైపు.. కాకినాడ జిల్లా పిఠాపురం జై గణేశ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో 14 వేల ఆవు పిడకలతో భోగిమంట వేశారు. ఆలయం నుంచి మేళ తాళాలు, తప్పెదు గూళ్లు, గంగిరెద్దులు, హరిదాసుల సంకీర్తనలతో కోటగుమ్మం సెంటర్ వద్ద భోగి మంట వేశారు. ఆలయ అర్చకులు మైలవరపు రామకృష్ణ భోగి మంట వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

# జర్నలిస్టుల అరెస్టు దారుణం

## విచారణ జరిగే లోపే అరెస్టులు ఎందుకు

## రేవంత్ రెడ్డిలో భయం నాటుకుందేమో

## మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి: తెలంగాణలో జర్నలిస్టుల అక్రమ అరెస్టుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమైన జర్నలిజం పట్ల, జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనైతికమని తెలిపారు. ఓ న్యూస్ రిపోర్ట్ విషయంలో తలెత్తిన వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 8 మంది సభ్యుల స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ఇంకా విచారణ జరుపుతూనే ఉందని.. ఇంతలోపే రాష్ట్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించి, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేసి, ఇంటి తలుపులు ధ్వంసం చేసి వారిని అరెస్టు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విచారణ పూర్తయ్యాక, తప్పొప్పులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి. కానీ.. ఇలా ముందుగానే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మకం లేదా? లేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారా? అని



నిలదీశారు. అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా సిట్‌తో విచారణ జరిపించాలి. అంతే తప్ప జర్నలిస్టులను బెదిరించే, భయపెట్టే చర్యలకు పాల్పడకూడదని డిమాండ్ చేశారు.

# ఉల్లాసంగా, ఉత్సాహకంగా ముగిసిన బి. పి. ఎల్ క్రికెట్ మ్యాచ్

- క్రికెట్ పోటీలో విజయం సాధించిన అతికం లచ్చయ్య లయన్స్, రన్నరప్ గా కొలుపుల రాజు టైగర్స్ ;
- విజేత లకు బహుమతులు అందజేసిన బోయిన్ పల్లి ఎస్. ఐ రమాకాంత్ ;





**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / జనవరి 14 ,( చట్టం బ్యూరో )** బూరుగు పల్లి గ్రామం లో జరిగిన బూరుగు పల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్ క్రీడలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. అయిదు టీము లతో మ్యాచ్ అడగా అతికం లచ్చయ్య లయన్స్ విజయం సాధించి మొదటి బహుమతి పొందారు. రెండవ విజేత గా కొలుపుల రాజు టైగర్స్ విజయం సాధించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన బోయిన్ పల్లి ఎస్. ఐ రమాకాంత్ మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని ప్రోత్సహిస్తాయని ,క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని తెలిపారు.ప్రతి ఒక్కరు ఎంచుకున్న లక్ష్యాల దిశగా ముందుకు వెళ్ళాలని పేర్కొన్నారు. స్మార్ట్ ఫోన్ ల వినియోగం తగ్గించాలని తెలిపారు. నిర్వాహకులు పెరుక మహేష్ మాట్లాడుతూ కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్,ఉప సర్పంచ్ కళ్లేపల్లి చంద్రయ్య, కరీంనగర్ ట్రాన్స్కో స్టోర్ ఇంచార్జి ఏ డీ ఈ కొలుపుల రాజు,వార్డు సభ్యులు పెరుక గౌతమి మహేష్, మ్యాన వర్షిత వెంకటేష్,అతికం రాజశేఖర్ గౌడ్, కొలుపుల మల్లేశం, బరిగే రాధా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్ లో ఘనంగా గోదాదేవి కల్యాణం



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / జనవరి 14,( చట్టం బ్యూరో )** విలాసాగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర స్వామి -- గోదాదేవి గోదా కల్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య , గ్రామ పాలకవర్గ సభ్యులు, గట్టుబూత్కూర్ సర్పంచ్ పాలకవర్గం, ఘర్షకుర్తి సర్పంచ్, ఆచంపెల్లి, పెద్ద ఆచంపెల్లి గ్రామాల పాలకవర్గాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / జనవరి 14,( చట్టం బ్యూరో)** : బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామంలో కౌండిన్య యూత్ ఆధ్వర్యం లో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అతికం సురేష్ గౌడ్,మరియు 4 వార్డు సభ్యులుగా విజయం సాధించిన అతికం రాజశేఖర్ గౌడ్ కు సన్మానం నిర్వహించారు.భవిష్యత్ లో ఉన్నత శిఖరాల కు గౌడ యువత ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్టీవీ జర్నలిస్ల అరెస్టు తొందరపాటు చర్య

**కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి**

హైదరాబాద్,జనవరి14(ఆర్ఎన్ఎ): ఎన్టీవీలో వచ్చిన ఓ కథనంపై రేవంత్ సర్కార్ ఓవర్ రియాక్షన్ చేస్తోంది. జర్నలిస్టులపై రేవంత్ సర్కార్ ప్రతాపంపై పౌరసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. తాజాగా ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టులను కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఖండించారు. అర్ధరాత్రి జర్నలిస్టులను అరెస్ట్ చేయడం మంచిది కాదని హితవు పలికారు. నోటీసులు ఇచ్చి వ్యక్తిగతంగా వివరణ తీసుకుంటే బాగుండేదన్నారు. జర్నలిస్టుల అరెస్టులతో రాష్ట్రంలో యుద్ధ వాతావరణం ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. తెలంగాణ పోలీసుల చర్యలను ఖండిస్తున్నా.. తలుపులు బద్దలుగొట్టి దౌర్జన్యంగా బద్దలుగొట్టి ఇంట్లోకి వచ్చారు. పండగకు భార్యతో వెళ్తుండగా ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్‌ను లాక్కెళ్లడం సరికాదు. ప్రొసీజర్, నోటీసులు లేకుండానే పోలీసులు అరెస్ట్ చేశారు. ఇది పార్టీకి, ప్రభుత్వానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు.

## ఇరాన్‌ను తక్షణమే వీడండి

**భారతీయులకు విదేశాంగశాఖ హెచ్చరిక**

న్యూఢిల్లీ,జనవరి14(ఆర్ఎన్ఎ): ఇరాన్‌లో కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, హింసాత్మక నిరసనలు మరియు భద్రతా పరిస్థితుల దృష్ట్యా, భారత ప్రభుత్వం తన పౌరులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్‌లోని అన్ని భారతీయ పౌరులు, విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు లేదా పర్యాటకులు అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించి వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కోరింది. జనవరి 5న భారత ప్రభుత్వం జారీ చేసిన సలహాకు ఈ సలహా పొడిగింపు అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.. ఇరాన్‌లో నిరంతరం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా , వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న ఏదైనా రవాణా మార్గం ద్వారా భారతీయ పౌరులు ఇరాన్‌ను విడిచి వెళ్లాలని సూచించారు.ఇరాన్‌లో ఉన్న అన్ని భారతీయ పౌరులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నిరసనలు లేదా రద్దీగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని మరియు పరిస్థితిపై తాజా పరిస్థితుల కోసం స్థానిక మీడియాను ఫాలో కావాలని భారత రాయబార కార్యాలయం తెలిపింది.. భారత పౌరులు తమ ప్రయాణ మరియు ఇమ్మిగ్రేషన్ పత్రాలన్నింటినీ పాస్‌పోర్ట్‌లు మరియు గుర్తింపు కార్డులు వంటివి ? ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని.. తక్షణమే అందుబాటులో ఉండాలని రాయబార కార్యాలయం కోరుతోంది. వారికి ఏదైనా సహాయం అవసరమైతే వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కూడా వారు కోరారు. ఇటీవలి ఇరాన్‌లో విస్తృత నిరసనలు, హింస మరియు భద్రతా చర్యలు జరిగాయి, దీనివల్ల విదేశీ పౌరుల భద్రత గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని అమెరికా బెదిరిస్తూనే ఉన్న విషయం విదితమే..

## మర్రిచెట్టుకు చేరుకున్న గంగాజలం

**ఇంద్రాదేవికి పూజలు నిర్వహించిన మెస్రం వంశీయులు**

ఆదిలాబాద్,జనవరి14(ఆర్ఎన్ఎ): ఆదిలాబాద్ జిల్లా ఇందవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతరలో భాగంగా ఇంద్రాదేవికి మెస్రం వంశీయులు పూజలు నిర్వహించారు. మహాపూజకు అవసరమైన పవిత్ర గంగాజలాన్ని జన్నారం మండలంలోని హస్తిన మడుగు నుంచి తెస్తున్నమెస్రం వంశీయులు బుధవారం ఇంద్రవెల్లిలోని ఇంద్రాదేవి ఆలయానికి చేరుకున్నారు. సంప్రదాయ వాయిద్యాల మధ్య వచ్చి ఆలయం ఎదుట ఉన్న మర్రి చెట్టుపై గంగాజలం భద్ర పరిచారు. ఇంద్రాదేవికి పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం కేస్లా పూర్ కు బయల్దేరి వెళ్లారు. అక్కడి మర్రి చెట్లపై గంగా జలాన్ని ఉంచి జనవరి 28 మహా పూజ రోజున ప్రత్యేకంగా నాగోబాకు అభిషేకాలు చేస్తారు.

# తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

**రిజిస్ట్రేషన్ రుసుము ..తీగ లాగితే..కదులుతున్న డొంక...!**

**తహసీల్దారులు/సంయుక్త సబ్ రిజిస్ట్రార్ల పత్రాపై అనుమానాలు**

**కూపీ లాగుతున్న అధికారులు**

హైదరాబాద్,జనవరి14(ఆర్ఎన్ఎ): ధరణి పోర్టల్ ప్రారంభం నుంచి ఎన్ని లావాదేవీల్లో ఇలాంటి పొరపాట్లు జరిగి ఉంటాయనే దానిపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రూ.వందల కోట్ల విలువైన భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో మాత్రం రుసుం మొత్తంలో నామమాత్రంగా 1శాతం చెల్లించినా లావాదేవీలు పూర్తయ్యాయి. సాఫ్ట్‌వేర్‌లో లోపాలు ఉంటే... దస్త్రాలను ప్రత్యక్షంగా పరిశీలించాల్సిన తహసీల్దారులు/సంయుక్త సబ్ రిజిస్ట్రార్లు మిన్నకున్నారు. 2020లో ప్రైవేటు సంస్థ ద్వారా ప్రారంభమైన ధరణి నుంచి ప్రస్తుత భూభారతి వరకు... అనేక సాంకేతిక లోపాలు కనిపించడం గమనార్హం. జనగామలో వెలుగుచూసిన సాగు భూముల రిజిస్ట్రేషన్ ఈ-చలానా చెల్లింపుల్లో మోసం వ్యవహారంలో రోజురోజుకు అనేక కొత్త విషయాలు బహిర్గతం అవుతున్నాయి. ఏసిబి ఎస్పీ సింధుశర్మ నేతృత్వంలోని హైలెవెల్ కమిటీ ఈ వ్యవహారంపై అన్వేషణ ప్రారంభించింది. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించిన ప్రకారం... భూమి మార్కెట్(బుక్ వాల్యూ) విలువలో 7.5 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీ, మ్యుటేషన్‌కు ఎకరాకు రూ.2,500, పాస్ పుస్తకానికి రూ.350, హరితపన్నుగా రూ.50... ప్రతి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సందర్భంగా చెల్లించాలి. మార్కెట్ విలువ ఆన్‌లైన్‌లో ముందుగానే నిర్ధారించి ఉంటుంది. సర్వే నంబరును ఆన్‌లైన్‌లో నమోదు చేయగానే ఎంత చెల్లించాలనేది కంప్యూటర్ తెరపైన కనిపిస్తుంది. చెల్లింపుల్లో ఏ ఒక్క రూపాయి తక్కువైనా ఆ రిజిస్ట్రేషన్ ఆటోమేటిక్‌గా తిరస్కారానికి గురవుతుంది. కానీ, 4,800 లావాదేవీల్లో 1శాతం రుసుం మాత్రమే చెల్లించినా ఎక్కడా రిజిస్ట్రేషన్ రిజెక్ట్ అవలేదు. ధరణి/భూభారతి పోర్టల్‌లో ఉన్న బలహీన సాంకేతికత అక్రమ లావాదేవీలకు ఆస్కారం కల్పించిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ధరణిని ప్రైవేటు సంస్థ నిర్వహించగా, ఇప్పుడు భూభారతి ఎన్ఐసీ చేతిలో ఉంది. ధరణి నుంచి భూభారతిగా మారిన తర్వాత కొనసాగిన లోపాలు, ప్రస్తుతం వెలుగు చూసిన ఈ-చలాన్ల సొమ్ము దారిమళ్లింపునకు అనుమతిచ్చిన సాఫ్ట్‌వేర్ బలహీనతలపై రెవెన్యూ శాఖ దృష్టి సారించింది. సీఎమ్మార్వో ప్రాజెక్టు డైరెక్టర్ మంద మకరందు వీటిపై ఎన్ఐసీ నిపుణులతో చర్చిస్తున్నట్లు సమాచారం. సాగు భూముల రిజిస్ట్రేషన్లకు అత్తెసరు ఛార్జీలు చెల్లించినా వాటిని ఆమోదించి డీడ్స్‌పై సంతకాలు చేసిన తహసీల్దార్ల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆన్‌లైన్ సెంటర్‌లో చలానా చెల్లించి నిర్దిష్ట తేదీన తహసీల్దారు-సంయుక్త సబ్ రిజిస్ట్రార్ వద్దకు భూముల క్రయ, విక్రయదారులు, నలుగురు సాక్షులు కూడా వస్తారు. పాసుపుస్తకాలను, ఫొటోలను, సెల్ నంబర్లను పరిశీలించుకోవడం, రికార్డుల్లో ఉన్న వ్యక్తి, హాజరైన యజమాని ఒక్కరేనా అనేది తేల్చుకోవడం తహసీల్దారు బాధ్యత. దీంతోపాటు రిజిస్ట్రేషన్ ఛార్జీలను ప్రభుత్వ నిబంధనల మేరకే చెల్లించారా అనేది కూడా తప్పనిసరిగా పరిశీలించడమనేది మరో ముఖ్యమైన విధి. ఈ విషయంలో ధరణి ఆపరేటర్ ముఖ్య సహాయకుడిగా పనిచేయాలి. కీలక బాధ్యతల విషయంలో తహసీల్దార్లు, ఆపరేటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర అంశంగా రెవెన్యూ శాఖ భావిస్తోంది.

-------

## జిల్లాలను మారిస్తే తీవ్ర పరిణామాలు

**మాజీ స్పీకర్ మధుసూధనాచారి హెచ్చరిక**

**హనుమకొండ,జనవరి14 :** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు ప్రతీకార పాలన కొనసాగిస్తుందని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ధ్వజమెత్తారు. బుధవారం హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయడం రేవంత్ రెడ్డి జేజమ్మ తరం కూడా కాదన్నారు. కేసీఆర్ పాలనా సౌలభ్యం కోసం జిల్లాల విభజనను చేశారని, జిల్లాలను మార్చే దుర్మార్గానికి ఒడిగడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. చేతనైతే ఇచ్చిన హామీ ప్రకారం సాగు సాయాన్ని పెంచి అందించాలని, ఏదో ఒక సాకుతో జిల్లాలలో మార్పులు జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాలో మార్పులు జరుగుతే తీవ్రమైన పరిస్థితులు ఏర్పడతాయని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల కోసం పోరాడే పార్టీ బీఆర్ ఎస్ పార్టీ అని గుర్తుచేశారు. గతానికి అదనంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యతగల ప్రభుత్వం దానికి భిన్నంగా జిల్లాలు కుదిస్తాం, మార్చేస్తాం అనే బాధ్యతారాహిత ప్రకటనలతో గందరగోళం సృష్టించి వారి ఉపాధి అవకాశాలను దెబ్బతీయడం అత్యంత దుర్మార్గమన్నారు. సమావేశంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం, కార్పొరేటర్లు సోదా కిరణ్, నాయకులు ఇమ్మడి రాజు, శోభన్, సల్వాజీ రవీందర్ రావు, పానుగంటి శ్రీధర్, ఎండీ గౌస్‌ఖాన్, ఏలిషా, సౌరం రఘు, సంపతి రఘు, ఎస్కే మహిమూద్, తక్కళ్లపల్లి వినీల్ రావు, ఇమ్మడి స్నేహిత్, జేకే పాల్గొన్నారు.

## విశాఖకు అదనంగా వందే భారత్ రైళ్లు

**కేంద్రమంత్రికి ఎమ్మెల్యే విష్ణుకుమార్ లేఖ**

**విశాఖపట్నం,జనవరి14 :** విశాఖపట్నం విమానాశ్రయం జూన్-జులైలో భోగాపురానికి మారుతోందని.. నగరం నుంచి అదనంగా వందేభారత్ రైళ్లు ప్రవేశపెట్టాల్సిన అవసరముందని విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు అన్నారు. ఈ మేరకు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆయన లేఖ రాశారు. విశాఖపట్నం నుంచి విజయవాడ, హైదరాబాద్, తిరుపతి, బెంగళూరు, చెన్నై వెళ్లేందుకు మరిన్ని వందేభారత్ రైళ్లు అవసరమన్నారు. విశాఖ-విజయవాడ సెక్టార్‌లో రైళ్ల అవసరం పెరగనుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## భోగి భోగ, భాగ్యాలు అందించాలి: మంత్రి నిమ్మల

భీమవరం,జనవరి14 : రాష్ట్ర ప్రజలకు మంత్రి నిమ్మల రామానాయుడు భోగి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి భోగ, భాగ్యాలు అందించాలని ఆకాంక్షించారు. మన తెలుగు సంప్రదాయాలను యువత కొనసాగించాలని కోరారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో గ్రామీణ ప్రాంతాలు సంక్రాంతి శోభతో విరాజిల్లుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ అరాచక పాలన నుంచి విముక్తి పొంది నేడు సుఖ సంతోషాలతో ప్రజలు సంక్రాంతి పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో ఇరిగేషన్ రంగం గాడిలో పెట్టడంతో ప్రతి ఎకరానికి సాగు నీరందుతోందని తెలిపారు. ఇబ్బందులు లేని వ్యవసాయాన్ని అన్నదాతలు చేస్తున్నారని మంత్రి నిమ్మల పేర్కొన్నారు.

## ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టులు అక్రమం

తీవ్రంగా ఖండించిన ఏపీయూడబ్ల్యూజే

విజయవాడ,జనవరి14(ఆర్ఎన్ఎ): ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టులను ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వంపై విమర్శలు చేయడం, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మాత్రమే కారణంగా జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెర్చ్ వారెంట్ లేకుండా చానెల్ కార్యాలయంలోకి పోలీసులు ప్రవేశించి సోదాలు నిర్వహించడం పూర్తిగా అన్యాయమని అన్నారు. పండుగ సమయంలో అర్ధరాత్రి వేళ జర్నలిస్టుల ఇళ్లలోకి వెళ్లి తలుపులు పగలగొట్టి అరెస్టులు చేయడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. నిర్దిష్ట విధి విధానాలను పాటించకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా జర్నలిస్టులను అరెస్టు చేయడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు సుబ్బారావు.. ఇది పత్రికా స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించారు. జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. టెలికాస్ట్ అయిన వార్తలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో ఫిర్యాదు చేయాల్సిందే తప్ప జర్నలిస్టులను అరెస్టు చేయడం సరికాదన్నారు.. ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్ సుధీర్‌ను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని ఏపీయూడబ్ల్యూజే డిమాండ్ చేసింది.

## అమెరికాలో చేరేది లేదు

**గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్**

**కోపెన్‌హాగెన్,జనవరి14(ఆర్ఎన్ఎ):** అమెరికాలో స్వాధీనంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులపై గ్రీన్‌ల్యాండ్ స్పందించింది. తాము అమెరికాలో చేరబోమని, డెన్మార్క్ యూనియన్‌లోనే ఉంటామని గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ పేర్కొన్నారు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని, తమ దేశాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు అమెరికా బెదిరింపులకు దిగుతోందని మండిపడ్డారు. అమెరికానా, డెన్మార్కా ఎంపిక చేసుకోమంటే.. తాము డెన్మార్క్‌నే ఎంపిక చేసుకుంటామని స్పష్టం చేశారు. వాస్తవానికి గ్రీన్‌ల్యాండ్ డెన్మార్క్‌లో భాగమని జెన్స్ ఫ్రెడరిక్ పేర్కొన్నారు. కోపెన్‌హాగన్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డానిష్ ప్రధాని మెట్ ఫ్రెడరిక్సన్ కూడా ఈ సమావేశంలో పాల్గన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్క్ రూబియోలతో డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ విదేశాంగ మంత్రులు బుధవారం జరగనున్న ఉన్నత స్థాయి చర్చలకు ముందు ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. గ్రీన్‌ల్యాండ్‌పై బెదిరింపులను తగ్గించడం, దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించడం ఈ చర్చల లక్ష్యమని పేర్కొన్నారు. ట్రంప్ బెదిరింపులు ,ఆర్థిక ఒత్తిడి లేదా సైన్యాన్ని ప్రయోగించడం ద్వారా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ యత్నిస్తున్న సంగతి తెలిసిందే. జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ వ్యాఖ్యలపై ట్రంప్ మరింత బెదిరింపులకు దిగారు. తరువాత వారికి పెద్ద సమస్యను సృష్టించగలదని హెచ్చరించారు. అది వాళ్ల సమస్యఅని అన్నారు. వారి సమస్యతో తాను విభేదిస్తున్నానని అన్నారు.

## మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలు


**ఇప్పడే అభివృద్ధి దిశగా సాగుతున్నాయి**

**జిల్లా పర్యటనలో పలు కార్యక్రమాలకు మంత్రుల శ్రీకారం**

మహబూబ్‌నగర్,జనవరి14(ఆర్ఎన్ఎ): మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలని.. ఇప్పుడు ఈ రెండు జిల్లాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి పర్యటించారు. ఈ సందర్భంగా భూత్పూర్‌లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం.. కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. నేడు రూ.60 కోట్లతో మూడు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. అలాగే కురుమూర్తి స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు కోసం రూ.140 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పనులు పూర్తయినట్లు బీఆర్ఎస్ చెబుతోందని.. కానీ రూ.27000 కోట్లు మాత్రమే ఎలా ఖర్చు అయిందని ఆయన ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణపై కేసీఆర్‌కు ప్రేమ లేదని.. అందుకే ఇక్కడ కేవలం మూడు సీట్లు మాత్రమే వచ్చాయని మంత్రి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కలేదని విమర్శించారు.

చట్టం సాహితీ లోకం 95814 19999

## సంక్రాంతి- క్రాంతి



సంక్రాంతి.. క్రాంతి తెచ్చింది..
చెంతకు..రమ్మని పిలిచింది
నగరం.. పల్లె...బాట పట్టింది
తన మూలాలను..వెతుక్కోవడానికి
వారసత్వ బాట పట్టింది.

పంజాబీ డ్రస్సులు..
టిప్పు ..టాపు దుస్తులు..వదిలేసి
పరికిణీల కోసం..పల్లెలకు
పరుగులతో. ..పయనమయ్యింది
మోడ్రన్ డ్రస్సులు..అర్ధ నగ్న దుస్తులు..
ఆ "....డ్రస్సులు.....". మార్చుకొని...

కోట్లు..సూట్లు..టక్స్..టైలు
షోకులను..విసరేసి..షోకుల
కృత్రిమ.. అందాలను వదిలించు కొని
నవ తరం..యువతరం
పట్టు పంచల్లో..గళ్ల లుంగీల్లో
మురిసి ..మెరిసి పోవడానికి
" సై" అని సిద్ధపడింది.

ఇరుకు గదుల్ని..కాలుష్య కోరల్ని
వదిలించుకొనిఅబశ్రీశ్రీ..కాంక్రీటు జంగల్ని
దాటుకుని
స్వచ్ఛమైన ఊపిరి పీల్చడానికి..
నగర జీవనం.. సగర్వంగా
సకుటుంబగా..పయనమైయింది
తమ ఉనికిని..కాపాడుకోవడానికి.
సంక్రాంతి ని..జరుపుకోవడానికి.

రెడీమేడ్.. ఫుడ్ లు ఫిజాలు..బర్గర్లు
తిని చచ్చు పడిన నాల్కలు..
పిండి వంటలు..పాయస పరమాన్నాలు
నాటు కోళ్లు..పొట్టేళ్ల కూరలు
నోరూరింతల..ఊరింతలతో
ఉరకలెత్తుతున్నాయి.
భోగి మంటల వెచ్చదనాన్ని
గొబ్బెమ్మల గొప్పదనాన్ని
గంగిరెద్దుల విన్యాసాల్ని
హరిదాసుల..భజనల్ని..

సంక్రాంతి.. వైభవాల్ని
జల్లి కట్టు..ప్రాభవాల్ని..
పందెం.. కోళ్ల పౌరుషాన్ని..
అనుభవించడానికి..ఆస్వాదించడానికి
పల్లె తల్లి..ఒడిలో..ఒదిగిపోవడానికి..
ఓలలాడటానికి..! ప్రకృతి..చెంతన..
సేద..తీరడానికి..! నగర నాగరికత
పల్లె.బాట..పట్టింది పారవశ్యంతో..
సంభరాలను..ఆశ్వాధించడానికి..
ఆనందించడానికి...! జరుపు కోవడానికి..!

విజయకుమార్ గడియా
బెంగుళూరు

చట్టం సాహితీ లోకం 95814 19999

## సంపత్కారిణి భోగి




................................
తెల్లవారుజామున లేచి
అభ్యంగన స్నానం చేసి
పెరట్లోని ఆవు పేడతో పిడకల దండను
అమ్మమ్మ ఆరవై ఏండ్ల క్రిందట
నాకు అక్కకు ఇచ్చి
మామయ్య భోగి మంటలు వేస్తున్నాడని
అగ్నిహొత్రుని కి దణ్ణంపెట్టి
వేయమన్నది జ్ఞాపకమే.

చెడు సంఘటనలు పోయి మంచి జరుగుతుందన్న
తాతయ్య మాటలు ఇప్పటికి స్ఫూర్తి
సంక్రాంతి శెలవులకు వచ్చిన బావలు ప్రక్కవారితో
ముందురోజు ఇంటి ఇంటికి వెళ్ళి
భోగిమంట పొయ్యిలో కర్ర
అంటు పాడుతు కర్రలు తేవడం
భోజమంటలో వేయడం ఆనవాయితి.


సాయంత్రం చెల్లికి ముత్తైదువులచే
భోగి పళ్ళు పోసి దిష్టి తీసి డబ్బులు పోస్తే
బావతో పాటు ఏరుకుంటుంటే అమ్మ తిట్టి
పనిమనిషి నూకాలును
తీసుకోమనడం
కొట్టబట్టలు హరిదాసు కీర్తనలు
హరిలో రంగ హరి అని మేము చెప్పడం
రంగవల్లులు
గోదాకల్యాణం దేవాలయం లో జరిగి
చక్రపొంగలి, దద్ధోజనం తీసుకోవడం
ఎన్నని చెప్పను ఏమని చెప్పను సంక్రాంతి
ముందువచ్చే ఆనాటిభోగి వేడుకలు
అందుకే మనపండుగలు
సంస్కృతి వారధులే..!!

కవి మిత్ర సాహిత్య రత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్.
(పుష్యమి)



చట్టం సాహితీ లోకం 95814 19999

## సంక్రాంతి



మకరంలోకి సూర్యుడు ప్రవేశం,
ఉత్తరాయణ పుణ్యకాలం ఆరంభం!

పితృ దేవతలకు వదిలే తర్పణం,
పెద్దలను స్మరించుకొనే పెద్ద పర్వం!

గంగిరెద్దులను ఆడించే సుందర దృశ్యం,
సన్నాయి రాగాల రమణీయ నృత్యం!

నడినెత్తి నుండి నాసిక వరకు అలంకారం,
చిందులు త్రొక్కుతూ,చిడతలు వాయిస్తూ
హరిదాసు ప్రత్యక్షం!

సూర్యోదయం కంటే ముందే నువ్వుల స్నానం,
దాన ధర్మాలతో, నిత్య పూజలతో చేసే
'సంక్రాంతి' పర్వం!

భోగితో అజ్ఞానాంధకారాన్ని తరిమేసినట్టే,
ధాన్యపురాశులతో దరిద్రలక్ష్మిని సాగనంపినట్టే,
నిండైన నమ్మకంతో నిజ జీవితంలోకి,
సంక్రాంతి సిరులను స్వాగతిద్దాం!

హరివిల్లులాంటి రంగవల్లులకు,
అందులోని అందమైన గొబ్బెమ్మలకు,
హరిదాసు ఆటపాటలకు,
డూడూ బసవన్నల రంకెలకు,
నువ్వుల మిఠాయిల తియ్యదనాలకు,
గాలితో పయనించే పతంగులకు,
మరెన్నో సంబరాలకు ప్రతీక 'సంక్రాంతి'!

సూర్యుని మకర సంక్రమణం,
బ్రహ్మజ్ఞానం పొందే సమయం,
వైకుంఠ ద్వారాల స్వాగతం,
శ్రీమన్నారాయణి సాక్షాత్కారం,
సద్గతులు కలిగే పుణ్యకాలం,
పంటలతో పరవశించే "మకర" పర్వం!

వెంకటేశ్వర్లు కొక్కంటి

చట్టం సాహితీ లోకం 95814 19999


## జన జీవనంలో మరో క్రాంతి "సంక్రాంతి"

గాలికెగురుతున్న తెల్లకాగితం
నింగి వైపు చూసి నిట్టూర్పు విడిచింది.
వృథగా మారి, శిధిలమౌతున్నానని శోఖించింది.
గాలి గమనం మారింది.
గాలికి కొట్టుకుపోతున్న తెల్ల కాగితం
రెక్కలు విరిగిన పక్షివోలె నేలకు జారింది.
కవి కరానికి ముడిసరుకులా మారింది.
కవి కలం కాగితంపై మనసు పారేసుకుంది.
కలంలోని సిరా చుక్కలు అక్షరాల ప్రేమను ఒలకబోసి కవితకు జన్మనిచ్చాయి.
కవి హృదిలో మెదిలిన భావావేశ తరంగాలు తెల్లకాగితాన్ని
కవితాక్షరాలతో స్పృశించాయి.
ఆకాశం నీలివర్ణపు చీరను ధరించి,
నెలవంకను నుదుట తిలకంగా దిద్దుకుంటే,
కవి చేతి లోని తెల్ల కాగితం
అక్షరాల పాలపుంతలా అలరించింది.
వినీల గగనం నక్షత్రాల హారం ధరించి
కనువిందు చేసింది.
జాబిల్లి నిద్దుర మత్తులోకి జారిపోతూ,దినకరుడిని మేల్కొలిపింది.
తూరుపు రేఖలు విచ్చుకుని,
పృథివిని కాంతి మయం చేసాయి.
ఊరంతా నిదుర లేచింది.
చలి చిందేసింది.
వేకువ జామునే వీధులన్నీ
గమ్మతైన ముగ్గులతో, పసుపు కుంకుమలతో
జనహృదయాలను రంజింపచేసాయి.
రంగు రంగుల ముగ్గుల్లో గొబ్బెమ్మలు కొలువుదీరాయి. గంగిరెద్దుల సందడి,
హరిదాసుల పదఘట్టనలతో భూతలమొక స్వర్గంలా అగుపించింది.
ప్రకృతి ధరించిన పచ్చని పైట అంచుకు
మిలమిల మెరిసే సూర్యకాంతులు
వజ్రవైఢూర్యాలను అద్దినట్టు,
పచ్చని చెట్ల ఆకులపై మంచు బిందువులన్నీ
ఉషోదయపు కాంతులతో
మేలిమి పసిమిలా మెరుస్తున్నాయి.




ఉత్తారాయణం అరుదెంచింది.
మానవ ప్రస్థానం మరో నూతన క్రాంతిని స్వాగతించింది.
తెలుగు లోగిళ్ళను సంక్రాంతి కాంతులు తలుపుతట్టాయి.
కన్నీటితో రాసిన గతకాలపు గాయాలనే గేయాలను తుడిచేసి, కొంగ్రొత్త ఆశల ఆనందాశ్రువులే కవుల కలాల్లో సిరాచుక్కలై,
సుఖ జీవన సౌఖ్యాన్ని తెల్లకాగితం పై నూతన కవితా మాధుర్యంతో లిఖించాయి.
మానవ జీవన గమ్యంలో మరో క్రాంతి సంక్రాంతి.
మరో మలుపు మకర సంక్రాంతి.
(సంక్రాంతి శుభాకాంక్షలతో)

- సుంకవల్లి సత్తిరాజు
( సామాజిక విశ్లేషకులు,మోటివేషనల్



చట్టం సాహితీ లోకం 95814 19999



## నిజం -- నిత్యజ్యోతి

నిజం కనబడుతుంది --- అబద్ధపు చీకటిలో దీపమై,
నిజం వినబడుతుంది --- మౌనపు గుండెల్లో మంత్రమై,
నిజం తెలుస్తుంది --- దట్టమైన అడవుల్లో దారియై,
నిజం నిలుస్తుంది --- కాలపు కొండశిఖరాలపై పతాకమై.

నిజం కాపాడుతుంది --- నీతి కవచంలా మనిషిని,
నిజం నడిపిస్తుంది --- ధర్మపథంలో జీవనాన్ని,
నిజం పలికిస్తుంది --- న్యాయపు గొంతుకను గర్జనగా,
నిజం కరిగిస్తుంది --- సున్నిత మదులను వెన్నలా.


నిజం గెలిపిస్తుంది --- ఓటమి ఒడ్డున పోరాటాన్ని,
నిజం నిప్పవుతుంది --- మాయపు మబ్బులు కాల్చటానికి,
నిజం నిలకడైనది --- వేగిరపడని నిదానపు గమనం,
నిజం కత్తిలాంటిది --- న్యాయాన్ని కాపాడే ఆయుధం.

నిజం ఒక్కోసారి నిష్ఠూరం, ఒక్కోసారి నిదానం,
నిజం ఒక్కోసారి అంగారం, ఒక్కోసారి అందలం,
నిజం దాస్తే దహిస్తుంది, శిక్షిస్తుంది, శపిస్తుంది ---
నిజం చెబితే రక్షిస్తుంది, లాలిస్తుంది, మురిపిస్తుంది.

నిజం నడిచే చోట --- నీడలే నడక నేర్చుకుంటాయి,
నిజం నిలిచే చోట --- దేవతలే తలవంచి దండం పెడతారు,
నిజం ఒక మాట కాదు --- ఒక మార్గం, ఒక మంత్రం, ఒక బలం,
నిజం మనసులో ఉంటే --- మనిషే దేవుడవుతాడు --- అదే సత్యసౌరభరా

నిజరూపం చూపిస్తా - నిజధ్యానం చేయిస్తా,
నిజవేషం బయటపెడతా - నిజమూల్యం చెల్లిస్తా,
నిజాన్ని నీరుకారిస్తే - బడబానలాన్ని పారిస్తా,
నిజాన్ని తొక్కాలనిచూస్తే - ఉగ్రరూపాన్ని దాలుస్తా.

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం



చట్టం సాహితీ లోకం 95814 19999

## సంక్రాంతిలక్ష్మికి స్వాగతం.:

సంబరాలసంక్రాంతికావాలినూతనక్రాంతి
సంబరాలసంకు రాత్రి అంబరాన్ని తాకాలి
ఆదిత్యుడుమకర రాశికి ఆగమనం
పుణ్య కాలసంక్రమన సమయం

ని రు లు , గి రు లు , త రు లు , పా డి
పంటలకాదిదేవత
పల్లె మనసున పరవశించు శ్రీలక్ష్మియే సంక్రాంతి
భోగభాగ్యాల భోగి భవ బంధాలకు అతీతమైనది
వ ు న లో ని చె డ ు గ ు ణ వ ు ు ల
దహించుసమయమది

మనకష్టాలకడలినిదాటించుపుణ్యకాలమది
సకలదేవతా గణం భువి పై తిరుగాడువేల
ఇది
వ ు ణ్య స ం క్రా ం తి వి త రు ల కు
ఇష్టమైనసమయం
కొత్తబట్టలుపిండివంటలుపితృదేవులనైవేద్యం

ముంగిటగొబ్బెమ్మ బొమ్మలకొలువు
మగువలసంబరం
కన్నెమనసు కిష్టమైన గొబ్బి పాటలు ఎంతో మధురం
కనుమపారువేట,ఎడ్ల,కోడి పందాలు
జల్లికట్టుపౌరుషం
నవయువతకుమగ మహా రాజుల కెంతో ఇష్టం

నిజ జీవిత సారాన్ని కనుల ముందుంచు
కమనీయ దృశ్య కావ్యం సంక్రాంతి
రంగురంగుల రంగవల్లులు, నోరూరించే
పిండి వంటలు
అత్తారింటి కిఅల్లుళ్ళ రాకలు, బావ మరదళ్ళ సరసాలు

నారీమణుల సొగసులు నయాగరా



సోయగాలు
పల్లెసీమన బసవన్న నాట్యాలు, ఉదయాన
హరి దాసు కీర్తనలు, పిల్లల పతంగుల సరదాలు
జానపదాలు, కోలాటాలు, చెక్కభజనలు
న ర దా గా సా గె న న్ని వే శా లు
ఎన్నో..కలబోసుకున్న సంబరాల తో సాగేటి
పర్వ దినాలు

సంక్రాంతి లక్ష్మీగా మన మదిన మోసుకొచ్చే ఊసులతో
ప్రియసఖివసంతలక్షికి ముందుగానే నీ ఆగమనం.
ప్రకృతి పరవశించే శుభతరుణమే తొలి పండుగై
సకలజనులను చల్లంగా చూడుము సంక్రాంతి లక్ష్మి
పాడిపంటలధాన్య లక్ష్మీ అష్ట లక్ష్ములఅమృతలక్ష్మి..
స్వాగతమందుముజగతికి సర్వ శుభముల నిమ్ము..

ఆత్మీయులు అందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

డాక్టర్ కవికోకిల
కొారివెంకటరత్నం.
కవి, రచయిత విశ్రాంత
ఉపాధ్యాయులు
వి. కోట. చిత్తూరు జిల్లా.

## సంక్రాంతి
## నూతన క్రాంతి కావాలి.

(సంక్రాంత్రి సందర్భంగా
రాసిన కవిత)

సంక్రాంతి మన జీవితంలో
నూతన క్రాంతి తేవాలి
సంక్రాంతి సామాజిక సమరసత
ఐక్యతకు సంకేతమై విభేదాలు
మరచి అందరం ఒకటే అనే
భావన కలగాలి

సంకల్ప శక్తితో ఆశయాల
సాధనకై శక్తి యుక్తులను
సంతరించుకొని
అప్రమత్తతే ఆయుధంగా
అవినీతి అక్రమాల కట్టడికై
కదులుదాం
వికసిత్ భారత్ లక్ష్యసాధనకై
భారత్ ను విశ్వగురువు
స్థాయికి చేర్చుద్దాం

నేరమయ రాజకీయాలను
అడ్డుకొని కల్మశాలు లేని
హింసా రహిత కుటుంబ
వ్యవస్థ పునర్జీవనానికి
వాతావరణాన్ని సృష్టిద్దాం
నవ సమాజ నిర్మాణానికై
సాగుదాం మహిళా యువత
సాధికారితకై పాటుపడుదాం

పర్యావరణ రక్షణతో
కల్తీ కాలుష్యాన్ని కట్టడికై
కదులుదాం పచ్చదనం
పరిశుభ్రతే మంత్రంగా జీవిద్ధాం
జీవావరణాన్ని రక్షిద్దాం

దాతృత్వానికి సహాయానికి
సంకేతం సంక్రాంతి
సంపన్నులు తమ సంపదలో




కొంత పేదలకు పంచి
సామాజిక సమానత్వానికి
పునాది వేసే పండుగ

మమత మానవీయత
సంతోషం మన తోడై
సంతృప్తి మన నీడ కావాలి
ఆనందం ఆరోగ్యం మన
హద్దు కావాలి

జానపద కళలు సంస్కృతి
పిండి వంటలు గొప్పతనాన్ని
ప్రపంచానికి చాటుదాం
భారతీయ సంస్కృతి రక్షణే
ధ్యేయంగా ముందుకు
సాగుదాం


నేదునూరి కనకయ్య
రాష్ట్ర అధ్యక్షులు
తెలంగాణ ఎకనమిక్ ఫోరమ్
ఫ్రీలాన్స్ రచయిత
కరీంనగర్
9440245771
---
---
---
-



## చట్టం సాహితీ లోకం

95814 19999


### సంక్రాంతి లక్ష్మీ,,,,!



మూడు రోజుల ముచ్చటైన పండుగ సంక్రాంతి
రైతులు తాము పండించిన ధాన్యం ఇంటికి తరలించిన సమయం
ఇంటింటా లక్ష్మీదేవి తాండవిస్తుంది
ధనిక పేద ప్రజల ఇళ్లల్లో ఈ చలికాలంలో వసంతాలు పూసే సమయం
ఆడపడుచులు ఇళ్ళ ముందు ముచ్చటగా ముగ్గులు తీర్చి
గొబ్బెమ్మలు ఆవు పేడతో చేసి తమ ఇంట్లోని నవధాన్యాలు, రేగుపళ్ళు, పిండికొమ్ములు, గరికపోసలతో ఇంటి గడపల ముందు పెట్టడమే కాకుండా,,,,,
ఇంటి గడపలను శోభాయమానంగా పసుపు కుంకుమలతో అలంకరణ చేసి బంతి చేమంతి పూవులు, మామిడాకులతో తోరణాలు కడతారు,,,,,,
తెల్లవారు జామునే భోగి మంటలు ఇంటి ముందు వేసి పిల్లలు పెద్దలు చలి తీవ్రత తగ్గుముఖం పట్టేందుకని చలికాచుకుంటూ భోగభాగ్యాల భోగిపండుగ చూడముచ్చటగా ఉంటుంది,,,,,,
ఇంటిల్లిపాది తలంటు స్నానాలు చేసి లక్ష్మీ పూజలు చేస్తారు,,,,,
ఈ పండుగ మూడు రోజులు ఇంటి ఇల్లాలు పిండివంటలు, గారెలు, బూరెలు, లడ్డూలు, తీయని పరువన్నం చేస్తారు,,,,,,
ఇంటిల్లిపాది ఒకేదగ్గర కూర్చొని భుజిస్తారు
కన్నుల పండుగగా భోగిపండుగ జరిపుకున్నాక
మరునాడు ఉదయం సంక్రాంతి లక్ష్మితో ఇల్లంతా కళకళలాడేట్లు ఇంటిముందు కళ్ళాపి చల్లి రథం ముగ్గులు వేసి లక్ష్మీ నారాయణులను ఆహ్వానిస్తున్నట్లుగా,,,,,,,
ఇల్లాలు మంగళహారతులు పట్టి భర్తకు, పిల్లలకు సున్నితంగా కుంకుమ గంధాలు పెట్టి భక్తి గీతాలు ఆలపిస్తారు,,,,,
ఇంటిపెద్ద నాన్నగారు, తాత తమ పంట పొలాల ముందు పెట్టుకున్న దేవుని రాతి శిల్పం ముందు కోడిపుంజును బలియిచ్చి ఆ రక్తం కలిపిన పసుపు అన్నం పొలాలపై పొలిచల్లుతారు,,,,,,,
ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో వెలిగిపోవాలని దేవుడిని ప్రార్థిస్తారు,,,,
కళకళలతో ఇంట్లోని వారంతా భోజనాలు, వంటకాలు ఆరగించి సంక్రాంతి సంబరాలు జరుపుకుంటారు,,,,,,
ఆంధ్రలో కోడిపందాలు బెట్టులు కట్టి మరీ ఆడుతారు.ఇది ఈ రోజుల్లో విపరీతంగా మోజులు అయ్యాయి, విపరీత పోకడలు పోతోంది తగదు ఇల్లు ఒళ్ళు గుల్ల,,,,,,,,
కొందరు వ్రతాలు,నోములు బ్రాహ్మణులను పిలిచి తమ తమ ఇళ్ళల్లో దీక్షలతో జరుపుకుంటారు,,,,,,
సంక్రాంతి లక్ష్మీ రావమ్మా, సౌభాగ్య లక్ష్మీ రావమ్మా,,,,,,
కనుమ గోవులను అలంకరించి పూజించి మీరు కష్టించనిదే మాకు బువ్వ నోట్లోకి రాదమ్మా మీరు శివపార్వతులు మాకు అని తలుచుకుంటూ మంగళహారతులు పట్టి గోవుల కాళ్ళకు ఇంటిల్లిపాది దణ్ణం పెట్టుకోవడం విశేషం,,,,,,,
కుటుంబాలు తమకు కలిగిన కొలది నిరుపేదలు, అన్నార్తులకు దానధర్మాలు చేస్తారు
హరిదాసులు, గంగిరెద్దుల వాళ్ళు బుడుబుక్కుల వాళ్ళు, పులివేశగాళ్ళు తమ శరీరాలను అలంకరణ చేసుకుని పండుగను ద్విగుణీకృతం చేసే గొప్ప విషయం,,,,,,,!!!?!!!

అపరాజిత్
సూర్యాపేట

# హాస్యం చుట్టూ తిరిగిన కథ అనగనగా ఒకరాజు




సంక్రాంతికి నవ్వులు పండించిన నవీన్ పోలిశెట్టి నేటి యువ కథానాయకుల్లో వినోదానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు నవీన్ పొలిశెట్టి. ఈ సంక్రాంతికి అలాంటి వినోదాన్ని పంచడానికి 'అనగనగా ఒకరాజుఅంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. గౌరవపురం జమీందార్ గోపరాజు మనవడే రాజు (నవీన్ పొలిశెట్టి). వారసత్వంగా జమీందార్ మనవడు అనే పేరు తప్ప, తాత సంపాదించిన ఆస్తులేమీ మిగలకపోవడంతో ఆర్థిక కష్టాలతో సతమతమవుతూ, పగటి కలలు కంటూ గడుపుతుంటాడు. బాగా డబ్బున్న కుటుంబానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే జీవితంలో స్థిరపడిపోవచ్చనే నిర్ణయానికొస్తాడు. చారులత (మీనాక్షి చౌదరి)ని చూశాక ఆమే తన రాణి అయితే కష్టాలన్నీ గ్గటెక్కేయొచ్చని భావించి, ఆమె మనసుని గెలుచుకోవాలని రంగంలోకి దిగుతాడు. మరి చారులత మనసుని ఎలా గెలిచాడు?ఆమె జీవితంలోకి వచ్చాక రాజు కష్టాలు తొలగిపోయాయా? రాజు రాజకీయాల్లోకి అడుగు పెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది? తదితర విషయాల్ని తెరపై హృద్యంగా చిత్రీకరించారు. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన ఒక పల్లెటూరి కథ ఇది. కథ, కథనం, పాత్రలు... ఇలా ప్రతిదీ ఇదివరకటి సినిమాల్లో చూసిన అనుభూతినే కలిగిస్తాయి. అయినా సరే, రాజు పాత్ర చేసే హంగామా నవ్విస్తుంది. కథానాయకుడు నవీన్ పొలిశెట్టి తన మార్క్ టైమింగ్‌ని ప్రదర్శిస్తూ, వన్ మేన్ షోలా సినిమాని ముందుకు నడిపించాడు. సంభాషణలు ఈ సినిమాకి ప్రధానబలం. తన దగ్గరికి సాయం కోసం వచ్చే జనాల కష్టాల్ని వింటూ రాజు పడే అగచాట్లతో సినిమా ముందుకు సాగుతుంది. ఆ సన్నివేశాలన్నీ సాదాసీదాగా అనిపిస్తాయి. పెళ్లిలో శపథం, డబ్బున్న అమ్మాయిల కోసం రాజు చేసే ప్రయత్నాలు, ఆపరేషన్ చారులత ఎపిసోడ్స్ మొదలయ్యాకే అసలు సినిమా మొదలవుతుంది. భీమవరం బాల్మ, రాజుగారి పెళ్లిరో పాటలు సినిమాకి మరింత ఊపుని తీసుకొస్తాయి. ఆ రెండు పాటల చిత్రీకరణ కూడా ఆకట్టుకుంటుంది. చారులత మనసుని గెలిచేందుకు రాజు తన గ్యాంగ్‌తో కలిసి చేసే విన్యాసాలు బాగా నవ్విస్తాయి. విరామ సన్నివేశాలకు ముందు కథలో మలుపు ఆకట్టుకుంటుంది. ద్వితీయార్ధంలో కథ పూర్తిగా ఓ కొత్త మలుపుని తీసుకుంటూ, గ్రామ రాజకీయాల నేపథ్యాన్ని ఆవిష్కరిస్తుంది. ప్రథమార్ధంలో రాజు డబ్బు కోసం పెద్దింటి అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని నిర్ణయించినట్టే, ద్వితీయార్ధం కథలోనూ రాజు ఓ ఎత్తుగడ వేస్తాడు. అదే ఈ సినిమాకి కీలకం. ఎన్నికల ప్రచారం, ఊరి జనాన్ని నమ్మించేందుకు కథానాయకుడు పడే అగచాట్ల నేపథ్యం బాగా నవ్విస్తుంది. హీరో స్నేహితులు ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ, అది చూసి ఊరి జనాల ప్రతిస్పందన ఇలా సందర్భోచితంగా మంచి హాస్యం పండుతుంది. సోషల్ మీడియా క్యాంపెయిన్, ఎన్నికల హంగామా సాధారణంగానే అనిపించినా, పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. భార్యాభర్తల మధ్య సంభాషణలు ఒకింత సెంటిమెంట్‌ని పండిస్తాయి. కథ, కథనాల విషయంలో అంచనాలేమీ పెట్టుకోకుండా, సరదాగా కాలక్షేపాన్ని ఆశించి వెళ్లిన ప్రేక్షకులకు తప్పకుండా సంతృప్తినిస్తుందీ చిత్రం. నవీన్ పొలిశెట్టి వన్ మేన్ షోలా ఉంటుంది ఈ సినిమా. ప్రతీ సన్నివేశంలోనూ తెరపై కనిపిస్తూ, నాన్ స్టాప్‌గా సంభాషణలు చెబుతూ అల్లరి చేస్తుంటాడు. చారులత పాత్రలో మీనాక్షి చౌదరి ఆకట్టుకుంటుంది. ఆమెకి ఇందులో ప్రాధాన్యమున్న పాత్రే దక్కింది. ముఖ్యంగా ద్వితీయార్ధంలో
ఎక్కువ సన్నివేశాల్లో కనిపించింది. హీరో గ్యాంగ్‌లో కనిపించే చమ్మక్ చంద్ర, మహేశ్, బుల్లిరాజుగా సుపరిచితమైన మాస్టర్ రేవంత్ అక్కడక్కడా నవ్వించారు. రావు రమేశ్ పాత్ర ఆకట్టుకుంటుంది. ప్రథమార్ధంలో ఓ కొత్త చిట్టి కనిపించి ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేసింది. మిక్కీ జె.మేయర్ పాటలు, నేపథ్య సంగీతంతో సినిమాపై గట్టి ప్రభావమే చూపించారు. కథ, కథనాల కంటే సంభాషణల రచనే ఈ సినిమాకి ప్రధానబలం. బలమైన కథ లేదనే విషయం బయట పడకుండా, హాస్యం పండించేందుకు రచయితలు ప్రయత్నించారు.

## చట్టం చిత్రం

# మన శంకరవరప్రసాద్ కలెక్షన్ల దూకుడు

### రెండ్రోజులకే వందకోట్ల క్లబ్‌లో చేరిక

### కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్న దర్శకుడు




ఈ పండగకు అగ్ర హీరో చిరంజీవి శంకరవరప్రసాద్‌గా సందడి చేస్తూ విజయాన్ని సొంతం చేసుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న ప్రేక్షకుల ముందుకువచ్చి ఫ్యామిలీ ఆడియన్స్‌ను అలరిస్తోంది. మొదటిరోజు రూ.84 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా రెండో రోజూ కూడా బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగించింది. తాజాగా దీని రెండు రోజుల కలెక్షన్లను నిర్మాణసంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా 48 గంటల్లో రూ.120 కోట్లు వసూలు చేసినట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమా వంద కోట్లు దాటడంపై అనిల్ రావిపూడి ఆనందం వ్యక్తంచేశారు. వరుసగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన తన ఆరో చిత్రమిదని పేర్కొన్నారు. అసలు సంక్రాంతి ఇప్పటినుంచి మొదలవుతుందని అందరూ ఈ చిత్రాన్ని థియేటర్‌లో చూసి ఆనందించాలని కోరారు. తనకు ఇంతకుమించిన సంక్రాంతి గిఫ్ట్ మరొకటి ఉండదన్నారు. ఇక ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మై షోలో గంటకు 24 వేల టికెట్స్ అమ్ముడవుతున్నాయని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ పండగకు బ్లాక్‌బస్టర్ హిట్ సొంతం చేసుకున్న చిత్రమిదని ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందన్నారు. 'మన శంకరవరప్రసాద్ గారు' విజయం సాధించడంతో చిత్రబృందం తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించింది. 25 రోజుల్లో స్క్రిప్ట్ పూర్తి చేసినట్లు అనిల్‌రావిపూడి తెలిపారు. ఛాలెంజ్‌గా తీసుకుని సినిమాను పూర్తి చేసినట్లు చెప్పారు. ఇక తన అంచనా ప్రకారం ఈ చిత్రానికి రూ.400 నుంచి 500 కోట్లు వస్తాయని నిర్మాత సాహు గారపాటి తెలిపారు. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు. 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకుంది. దీంతో చిత్రబృందం తాజాగా సెలబ్రేషన్స్ చేసుకుంది. దర్శకనిర్మాతలతో పాటు చిరంజీవి, వెంకటేశ్, రామ్ చరణ్ ఆ సెలబ్రేషన్స్‌లో పాల్గొని కేక్ కట్ సందడి చేశారు.

## చట్టం సాహితీ లోకం

95814 19999

### కనుమరుగవుతున్న కనుమ



రైతుకు పశువుకు ఉంది విడదీయలేని అనుబంధం
కనుమనాడు పశువును పూజించడం
అనాది నుండి వస్తున్నది ఈ ఆచారం
రైతుకు పశువులపై ఉండేది ఎంతో విశ్వాసం
సంవత్సరం మొత్తం పని చేయించుకుంటాడు దండిగా
ఈ ఒక్కరోజు వాటితో గడపటం అన్నది మనిషి ప్రేమకు ప్రతీకగా
మారుతున్న కాలాన్ని బట్టి సాంకేతికత పెరిగి వాడుతున్నాడు ఆధునిక పరికరాలు
పశువుకు రైతుకు తెగిపోతున్న సంబంధ బాంధవ్యాలు
కనుమ నాడు పశువు కనుమరుగై పశు సంపదలేని గ్రామాలు నేడు కోకొల్లలు
నేడు యంత్ర సామర్థ్యంనే నమ్ముకుని జీవిస్తున్న రైతులు
పశుసామర్థ్యానికి ఇచ్చేశాడు తిలోదకాలు
ఉన్న పశువులను తరలిస్తున్నాడు కబేళాలు
ఆవు పేడ ఆరోగ్యానికి ఆనవాళ్లు
నాశనం చేసేవి ఎన్నో వైరస్ లు
కోడెదూడల గెంతులాటలు మనసుకు ఎంతో ఆహ్లాదకరాలు
పూర్వ వైభావాన్ని కాపాడుకుంటూ పరిరక్షించుకోవాలి సాంస్కృతి సాంప్రదాయాలు
తెలుసుకోవాలి పశువులే ప్రగతి రథచక్రాలు అన్న నిజాలు
కనుమ కనుమరుగు కాకుండా పశువులను పెంచి పూజించాలి రైతులు
ఆరోజు మళ్లీ వస్తుందా లేదా అన్నదే నా దిగులు

పేరు:- రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్



# తుంబాడ్ దర్శకుడి మరో మూవీ మయసభ



తుంబాడ్' వంటి కల్ట్ క్లాసిక్‌ను అందించిన దర్శకుడు రాహి అనిల్ బార్వే నుంచి మరో సంచలనం రాబోతోంది. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'మయసభ'. ఈ సినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేసింది చిత్రయూనిట్. 'తుంబాడ్' తరహాలోనే ఈ సినిమాలో కూడా ఒక విభిన్నమైన ప్రపంచాన్ని ఆవిష్కరించబోతున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ఇందులో ప్రధాన పాత్రలో నటిస్తున్న జావేద్ జాఫ్రీ గతంలో ఎన్నడూ చూడని విధంగా ఒక కొత్త అవతారంలో కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. వీణా జమ్కర్, దీపక్ దామ్లే, మొహమ్మద్ సమద్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ఈ

# అసలైన పండగలా మా సినిమా

### అనగనగా ఒకరాజుపై నవీన్ పోలిశెట్టి




'సంక్రాంతి' పండుగలోని ఎనర్జీ అంతా 'అనగనగా ఒక రాజు' సినిమాలో ఉంటుంది. ఒత్తిడిని దూరం చేసి, హాయిగా నవ్వించే సినిమా ఇది. ఫ్యామిలీ అంతా హాయిగా కలిసి చూసే పర్‌ఫెక్ట్ పండుగ సినిమా అనమాట. బుకింగ్స్ చాలా బావున్నాయి. మిమ్మల్ని తప్పకుండా అలరించే సినిమా అవుతుంది.' అని హీరో నవీన్ పొలిశెట్టి చెప్పారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు'. మీనాక్షి చౌదరి కథానాయిక. మారి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. ఈ నెల 14న సంక్రాంతి కానుకగా సినిమా విడుదల అయ్యింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగిన సినిమా ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌లో నవీన్ పొలిశెట్టి మాట్లాడారు. తామంతా ఇష్టంతో కష్టపడి చేసిన సినిమా ఇదని, సినిమా చూస్తున్నంతసేపూ నవ్వుతూనే ఉంటారనీ, మీ స్పందన కోసం ఎదురుచూస్తున్నామని కథానాయిక మీనాక్షి చౌదరి అన్నారు. బాధలన్నింటినీ మరపించి, రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వించే పర్‌ఫెక్ట్ సంక్రాంతి చిత్రమిదని డైరెక్టర్ మారి నమ్మకంగా చెప్పారు. 'ఇదో గోదావరి నేపథ్యంతో కూడిన అందమైన కథ. నవీన్ శైలిలో సరదాగా ఉంటుంది. సినిమా ఎంత నవ్విస్తుందో, చివర్లో అంత ఎమోషన్‌కి గురిచేస్తుంది. ఈ గ్రామీణ చిత్రంలో చిన్న పొలిటికల్ సెటైర్ కూడా ఉంటుంది. అన్ని అంశాలతో కూడిన అసలైన పండుగ సినిమా ఇది.' అని నిర్మాత సూర్యదేవర నాగవంశీ పేర్కొన్నారు. ఇంకా బాలనటుడు రేవంత్ కూడా మాట్లాడారు.

# పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్‌తో పవన్ భేటీ

### తదుపరి ప్రాజెక్ట్ కోసమే అన్న ఊహాగానాలు



సంక్రాంతి పండుగ వేళ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. భోగి పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, సరికొత్త ఆరంభాలకు నాంది పలుకుతూ పవన్ కళ్యాణ్ తన భవిష్యత్తు చిత్రాలపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇందులో భాగంగానే ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టి.జి. విశ్వప్రసాద్‌తో పవన్ కళ్యాణ్ ఈరోజు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గతంలో వీరి మధ్య జరిగిన ప్రాథమిక చర్చలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో రాబోయే భారీ ప్రాజెక్టుల గురించి ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్' భాగస్వామ్యంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించబోయే చిత్రాలకు సంబంధించి ఈ చర్చలు జరిగినట్లు సమాచారం. రాజకీయ బాధ్యతలతో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, తన కోసం ఎదురుచూస్తున్న నిర్మాతలు, అభిమానుల కోసం తన సినీ కమిట్‌మెంట్లను వేగవంతం చేయాలని పవన్ భావిస్తున్నారు. ఈ భేటీతో పవన్ కళ్యాణ్ నెక్స్ట్ లైన్-అప్‌పై స్పష్టత రావడంతో మెగా ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.

# టాప్‌లోకి దూసుకెళ్లిన విరాట్ కోహ్లీ



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్?లో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలోకి దూసుకొచ్చాడు. ఒక స్థానం మెరుగుపర్చుకొని టాప్? ప్లేస్?కు చేరుకున్నాడు. ప్రస్తుతం విరాట్ 785 రేటింగ్స్?తో నెం.1 ర్యాంక్?లో ఉన్నాడు. గత నాలుగేళ్లలో వన్డే ర్యాంకింగ్స్?లో నెం.1 పొజిషన్?కు చేరుకోవడం విరాట్?కు ఇదే తొలిసారి. అతడు చివరిసారిగా 2021 జులైలో వన్డేల్లో నెం1 ర్యాంక్? సాధించాడు. న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ 784 రేటింగ్స్?తో రెండు స్థానంలో ఉన్నాడు. టాప్?లో విరాట్?కు, డారిల్ మిచెల్?కు ఒకే రేటింగ్ పాయింట్ తేడా ఉండడం గమనార్హం. ఇక స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ టాప్ నుంచి మూడో ప్లేస్?కు పడిపోయాడు. గత కొన్నిరోజులుగా వన్డే ర్యాంకింగ్స్?లో రోహిత్ టాప్?లో ఉన్నాడు. అయితే రీసెంట్?గా న్యూజిలాండ్?తో జరిగిన తొలి వన్డేలో రోహిత్ స్వల్ప స్కోర్?కే ఔటయ్యాడు. అదే సమయంలో విరాట్ గత ఐదు వన్డే మ్యాచ్?ల్లో 50ం స్కోర్లు సాధించాడు. దీంతో కోహ్లీ ఒక స్థానం మెరుగుపర్చుకోగా, రోహిత్? రెండు స్థానాలు దిగజారాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ 775 రేటింగ్స్?తో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. దీజజ×ాగతేడాది సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్?లో విరాట్ అత్యుత్తం ప్రదర్శన చేశాడు. మూడు మ్యాచ్?ల సిరీస్?లో విరాట్ రెండు సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ సహా 303 పరుగులు చేసి ఔరా అనిపించాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. అంతకుముందు ఆస్ట్రేలియా సిరీస్?లో మూడో మ్యాచ్?లో హాఫ్ సెంచరీ చేశాడు. ఇక ప్రస్తుతం కివీస్?తో జరుగుతున్న సిరీస్?లోనూ తొలి మ్యాచ్?లో విరాట్ 93 పరుగులతో రాణించాడు. తృటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. అలా విరాట్ ఆడిన ఆఖరి 5 వన్డేల్లో అన్నింట్లోనూ 50ం స్కోర్లు చేశాడు.బౌలింగ్ విభాగానికి వస్తే, టాప్ 5 స్థానాల్లో ఎలాంటి మార్పులు జరగలేదు. అఫ్గానిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ టాప్?లోనే ఉన్నాడు. అతడు 710 రేటింగ్స్?తో అగ్రస్థానంలో ఉండగా, ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ (670 రేటింగ్స్) రెండో ప్లేస్?లో ఉన్నాడు. ఈ లిస్ట్? లో టీమ్ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మూడో స్థానంలో ఉన్నాడు.కాగా, రాజ్?కోట్ వేదికగా న్యూజిలాండ్?తో జరుగుతున్న రెండో వన్డేలో విరాట్ నిరాశ పర్చాడు. ఈ మ్యాచ్?లో 29 బంతులు ఆడిన అతడు 23 పరుగులు చేసి ఔటయ్యాడు. ఇందులో 2 ఫోర్లు ఉన్నాయి. మరో స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కూడా స్వల్ప స్కోర్?కే పెవిలియన్ చేరాడు . అతడు 24 పరుగులు చేసి ఔటయ్యాడు.

# పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే అర్ష్‌దీప్ సింగ్‌ను పక్కనపెట్టాం

### టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్



మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్‌తో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో న్యూజిలాండ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని న్యూజిలాండ్ తాత్కలిక వన్డే కెప్టెన్ మైఖేల్ బ్రేస్‌వెల్ తెలిపాడు. డ్యూ ప్రభావం ఉండనుందని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్ చూడటానికి బాగుంది. డ్యూ ప్రభావం ఉంటుందని భావిస్తున్నాం. గత మ్యాచ్‌లో విజయం కోసం ఆఖరి వరకు పోరాడం.గత మ్యాచ్‌తో పోల్చితే ఇక్కడి కండిషన్స్ పూర్తి భిన్నంగా ఉన్నాయి. 40 వేల మంది అభిమానులు ఒక జట్టుకు అండగా నిలిచారు. తుది జట్టులో ఒక మార్పు చేశాం. లెన్నాక్స్ అరంగేట్రం చేస్తున్నాడు.'అని బ్రేస్‌వెల్ చెప్పుకొచ్చాడు.మరోవైపు టాస్ గెలిచినా తాము ముందుగా బ్యాటింగ్ చేయాలనుకున్నామని టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. గత రాత్రి డ్యూ కనిపించలేదని, ఆట సాగుతున్న కొద్దీ పిచ్ స్లోగా మారుతుందని చెప్పాడు. 'మేం ముందుగా బ్యాటింగ్ చేయాలనుకున్నాం. నిన్న డ్యూ కనిపించలేదు. ఇక్కడి ప్లేయర్లతో మాట్లాడితే మ్యాచ్ సాగుతున్నా కొద్దీ పిచ్ స్లోగా అవుతుందని చెప్పారు.నేను చాలా ఆత్మవిశ్వాసంతో ఉన్నాను. జట్టు విజయంలో భాగమైనందుకు సంతోషంగా ఉన్నాను. ఈ రోజు కూడా భారీ ఇన్నింగ్స్ ఆడుతానని ఆశిస్తున్నా. మా ఆరంభం బానే ఉంది. కానీ మిడిల్ ఓవర్స్‌లో పుంజుకోవడంపై ఫోకస్ పెట్టాలి. పేసర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. తుది జట్టులో ఒకే ఒక్క మార్పు చేశాం. వాషింగ్టన్ సుందర్ స్థానంలో నితీష్ రెడ్డి ఆడుతున్నాడు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. పేసర్ల రొటేషన్ పాలసీలో భాగంగానే అర్ష్‌దీప్ సింగ్‌అబశ్రీశ్రీకు ఈ మ్యాచ్‌లో అవకాశం ఇవ్వలేదని గిల్ స్పష్టం చేశాడు.

......

# సరికొత్త రికార్డ్ సృష్టించిన హర్మన్‌ప్రీత్



మహిళల ప్రీమియర్ లీగ్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ సరికొత్త రికార్డ్ సృష్టించింది. తాజాగా గుజరాత్ జెయింట్స్?తో జరిగిన మ్యాచ్?లో 193 పరుగుల భారీ ఛేదనలో అదిరే ఇన్నింగ్స్?తో హర్మన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్?' అవార్డు దక్కించుకుంది. 43 బంతుల్లోనే 71 పరుగులు చేసి జట్టును గెలిపించింది. ఈ క్రమంలోనే డబ్ల్యూపీఎల్?లో హర్మన్ అరుదైన రికార్డు తన పేరిట లిఖించుకుంది. ఆ రికార్డు ఏంటంటే? హర్మన్?ప్రీత్ ఈ ఎడిషన్?లో సూపర్ ఫామ్?లో దూసుకుపోతోంది. దీంతో మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఇప్పటికే అత్యధిక పరుగులు బాదిన భారత క్రికెటర్?గా నిలిచిన హర్మన్, తాజాగా మరో ఘనత సాధించింది. గుజరాత్?తో మ్యాచ్?లో సూపర్ ఇన్నింగ్స్?తో ఆమె డబ్ల్యూపీఎల్?లో 1000 పరుగులు మైలురాయి అందుకుంది. 55 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హర్మన్ ఈ మైలురాయి అందుకుంది. దీంతో ఈ టోర్నీ హిస్టరీలో ఈ ఘనత సాధించిన భారత తొలి క్రికెటర్?గా హర్మన్ రికార్డులకెక్కింది.ఇక తాజా మ్యాచ్?లో హర్మన్ 71 పరుగులతో రాణించింది. ఈ క్రమంలోనే ఆమె మెగ్ లానింగ్, ఎల్లిస్ పెర్రీలను అధిగమించింది. ఓవరాల్?గా డబ్ల్యూరీపీఎల్?లో అత్యధిక పరుగులు బాదిన రెండో క్రికెటర్?గా హర్మన్ కొనసాగుతోంది. ఆమె ఇప్పటిదాకా 30 మ్యాచ్?ల్లో 46.18 సగటుతో 1016 పరుగులు చేసింది. ఇందులో 10 హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. 95 పరుగులు అత్యధిక స్కోర్?గా ఉంది. ముంబయి జట్టుకే చెందిన నాట్? సీవర్?బ్రంట్ 1101 పరుగులతో ఈ లిస్ట్?లో టాప్?లో ఉంది.కాగా, ఈ సీజన్?లో అత్యధిక పరుగుల నమోదు చేసిన బ్యాటర్?గానూ హర్మన్ టాప్?లో కొనసాగుతోంది. ఇప్పటిదాకా మూడు మ్యాచ్?ల్లో ఆమె 165.00 యావరేజ్?తో 165 పరుగులు చేసింది. ఆర్సీబీతో ఆడిన తొలి మ్యాచ్?లో 20 పరుగులకే వెనుదిరిగిన ఆమె, తర్వాత వరుసగా 74 పరుగులు (దిల్లీ క్యాపిటల్స్), 71 పరుగులు (గుజరాత్?) రెండు భారీ హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. ఈ లిస్ట్?లో తర్వాత స్థానాల్లో సోఫీ డివైన్ (141), అష్లీ గార్డ్?నర్ (134) ఉన్నారు. ఇప్పటిదాకా ప్రస్తుత ఎడిషన్?లో ఆరు మ్యాచ్?లు ముగిశాయి.ఇక మ్యాచ్?విషయానికొస్తే, గుజరాత్?పై ముంబయి 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 193 భారీ ఛేదనలో హర్మన్?తోపాటు అమన్?జోత్ కౌర్ (40 పరుగులు, 26 బంతుల్లో), నికోల కెరీ (38 పరుగులు, 23 బంతుల్లో) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 192-5 భారీ స్కోర్ చేసింది. బెత్ మూనీ (33), కనికా అహుజా (35), జార్జీ వేర్?హామ్ (43), భార్తి ఫుల్మాలి (36) ఆకట్టుకున్నారు.

./............




# ప్రపంచకప్ స్క్వాడ్‌లో రోహిత్, కోహ్లీలకు చోటు

భారత క్రికెట్ అభిమానులకు ఒక తీపి కబురు. టీమ్ ఇండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల భవిష్యత్తుపై గత కొంతకాలంగా సాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. 2027లో దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే ప్రపంచ కప్‌లో ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు పాల్గొంటారా లేదా అన్న సందేహాలపై టీమ్ ఇండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్‌కోట్‌లో న్యూజిలాండ్‌తో జరగనున్న రెండో వన్డేకు ముందు ఆయన మీడియాలో మాట్లాడుతూ, రోహిత్-కోహ్లీలు 2027 వరల్డ్ కప్ రోడ్‌మ్యాప్‌లో అంతర్భాగమని స్పష్టం చేశారు. "రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు కేవలం ఆటగాళ్లు మాత్రమే కాదు, వారు టీమ్ మేనేజ్‌మెంట్ వ్యూహాల్లో కీలక భాగస్వాములు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో వారు నిరంతరం వన్డే ఫార్మాట్ గురించి, ముఖ్యంగా దక్షిణాఫ్రికాలో జరిగే 2027 వరల్డ్ కప్ ప్రణాళికల గురించి చర్చిస్తున్నారు" అని కోటక్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. గంభీర్ ఈ ఇద్దరు దిగ్గజాల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ ఉందన్న వార్తల్లో నిజం లేదని, వారు అనుభవజ్ఞులైన ప్రొఫెషనల్స్ అని, జట్టును ఎలా ముందుకు తీసుకెళ్లాలో వారికి బాగా తెలుసని ఆయన పేర్కొన్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాల్లో జరగనుంది. దక్షిణాఫ్రికాలోని బౌన్సీ పిచ్‌లపై యువ ఆటగాళ్లు తడబడే అవకాశం ఉంటుంది. అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కోహ్లీ, రోహిత్ వంటి అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉంటేనే భారత్ విజయావకాశాలు మెరుగుపడతాయని మాజీ క్రికెటర్లు సైతం అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వారు ఆడుతున్న తీరు, చూపిస్తున్న ఫిట్‌నెస్ ప్రకారం 2027 వరకు వారు ఆడటం ఏమాత్రం కష్టం కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. విరాట్ కోహ్లీ ప్రస్తుతం భీకరమైన ఫామ్‌లో ఉన్నాడు. గత ఐదు వన్డేల్లో వరుసగా 50 కంటే ఎక్కువ



పరుగులు చేసి ప్రపంచ నంబర్ 1 ర్యాంకింగ్ సొంతం చేసుకున్నాడు. అటు రోహిత్ శర్మ కూడా వన్డేల్లో తన దూకుడును కొనసాగిస్తున్నాడు. టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, వారిద్దరి పూర్తి ఫోకస్ ఇప్పుడు కేవలం వన్డే ఫార్మాట్‌పైనే ఉంది. ఇది జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్ అని కోచ్ అభిప్రాయపడ్డారు.

# లీగ్ నుంచి తప్పుకున్న మొహమ్మద్ రిజ్వాన్

బిగ్ బాష్ లీగ్‌లో భాగంగా సిడ్నీ థండర్ వర్సెస్ మెల్బోర్న్ రెనెగేడ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ హై డ్రామా చోటుచేసుకుంది. మెల్బోర్న్ తరపున ఆడుతున్న రిజ్వాన్, క్రీజులో సెట్ అయినప్పటికీ పరుగులు చేయడంలో తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో భారీ షాట్లు ఆడాల్సిన సమయంలో ఆయన సింగిల్స్‌కే పరిమితమయ్యాడు. రిజ్వాన్ 23 బంతుల్లో కేవలం 26 పరుగులు (2 ఫోర్లు, 1 సిక్సర్) మాత్రమే చేశాడు. ఆయన స్ట్రైక్ రేట్ కేవలం 113 దగ్గరే ఆగిపోవడంతో, స్కోరు బోర్డు వేగం మందగించింది.ఇన్నింగ్స్ 18 ఓవర్లు ముగిసే సమయానికి మెల్బోర్న్ జట్టు 154/5 స్కోరుతో ఉంది. ఇంకా కేవలం 12 బంతులు మాత్రమే మిగిలి ఉండటంతో, క్రీజులో పవర్ హిట్టర్లు ఉండాలని కెప్టెన్ విల్ సదర్లాండ్ భావించారు. డగౌట్ నుంచి సిగ్నల్ రావడంతో, రిజ్వాన్ ఎటువంటి గాయం లేకపోయినప్పటికీ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. నిబంధనల ప్రకారం దీనిని 'రిటైర్డ్ అవుట్‌గా పరిగణిస్తారు. ఇలా బీబీఎల్ చరిత్రలో బలవంతంగా రిటైర్డ్ అవుట్ చేయబడిన మొదటి విదేశీ ఆటగాడిగా రిజ్వాన్ నిలిచాడు.రిజ్వాన్ స్థానంలో స్వయంగా కెప్టెన్ విల్ సదర్లాండ్ క్రీజులోకి వచ్చాడు. అయితే ఈ 'మాస్టర్ ప్లాన్ణ ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. సదర్లాండ్ ఎదుర్కొన్న మొదటి బంతికే రన్ అవుట్ అయి పెవిలియన్ చేరాడు. చివరి రెండు ఓవర్లలో రెనెగేడ్స్ జట్టు కేవలం 16 పరుగులు మాత్రమే జోడించగలిగింది. నిర్ణీత 20 ఓవర్లలో ఆ జట్టు 170 పరుగులు చేసింది. లక్ష్య చేధనలో సిడ్నీ థండర్ డీఎల్ఎస్ పద్ధతిలో విజయం సాధించింది. ఈ సీజన్‌లో మొహమ్మద్ రిజ్వాన్ ప్రదర్శన నిరాశాజనకంగా ఉంది. ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌ల్లో ఆయన కేవలం 167 పరుగులు మాత్రమే చేశాడు. ఆయన ఓవరాల్ స్ట్రైక్ రేట్ 101 గా ఉండటం టీ20 ఫార్మాట్‌లో ఆందోళన కలిగించే అంశం. ఈ అవమానకర ఉదంతంతో పాకిస్థాన్ సెలెక్టర్లు రిజ్వాన్‌ను రాబోయే టీ20 వరల్డ్ కప్ జట్టులోకి తీసుకోవడంపై నీలినీడలు కమ్ముకున్నాయి.ఆధునిక టీ20 క్రికెట్‌లో స్ట్రైక్ రేట్ అనేది ప్రాణవాయువు వంటిది. ఎంతటి స్టార్ ప్లేయర్ అయినా వేగంగా ఆడకపోతే జట్టు నుంచి పక్కకు తప్పుకోవాల్సిందేనని రిజ్వాన్ ఉదంతం మరోసారి నిరూపించింది.

./.......

# శతక్కొట్టిన కేఎల్ రాహుల్..

రోకో జోడీ ఫెయిల్ అయినచోట కేఎల్ రాహుల్ క్లాస్ ఇన్నింగ్స్ ఆడాడు. సెంచరీతో భారత జట్టును ఆదుకున్నాడు. మరో ఎండ్ లో వికెట్లు పడుతున్నా చివరి వరకూ నిలబడి అజేయ శతకంతో భారత ఇన్నింగ్స్ నడిపించాడు. కేఎల్ రాహుల్ 92 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 112 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత్ రాహుల్ సెంచరీతో 284 పరుగులు చేసింది.మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 284 పరుగులు చేసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్‌లో త్వరగా ఔటయ్యారు. కానీ మిడిలార్డర్ బ్యాటర్ కెఎల్ రాహుల్ సెంచరీ సాధించి ఇండియాను కష్టాల నుండి గట్టెక్కించాడు. రాహుల్ కెరీర్ లో ఇది 8వ వన్డే సెంచరీ. రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో న్యూజిలాండ్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వరుసగా రెండో మ్యాచ్‌లో అర్ధ సెంచరీ సాధించాడు.భారత జట్టుకు మొదట బ్యాటింగ్ చేయగా.. తొలి వికెట్ కు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ 70 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు మంచి ఆరంభాన్ని అందించారు. హాఫ్ సెంచరీ చేసిన కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (53 బందుల్లో 56 పరుగులు, 9 ఫోర్లు, 1 సిక్స్) ఔటయ్యాడు. ఆ వెంటనే అయ్యర్ (8), కోహ్లీ (23) త్వరగా ఔట్ కావడంతో కేఎల్ రాహుల్ పై బ్యాటింగ్ బారం పడింది. అయినా ఏమత్రం తడబాటుకు లోను కాకుండా రవీద్ర జడేజా తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించాడు. 5వ వికెట్ కు జడేజా (27)తో కలిసి రాహుల్ 73 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. బ్రేస్‌వేల్ బౌలింగ్ లో జడేజా అతడికే క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. సిరీస్ లో రెండోసారి జడేజా డిఫెన్సివ్ షాట్ ఆడుతూ వికెట్ సమర్పించుకున్నాడు. ఆ తరువాత తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి (20)తో కలిసి రాహుల్ భారత స్కోరు బోర్డును నడిపించాడు. ఫోక్స్ బౌలింగ్ లో భారీ షాట్ కు ప్రయత్నించిన నితీష్ ఆడిన బంతిని గ్లెన్ ఫిలిప్స్ అందుకున్నాడు. ఆరంభంలో ఆచితచి ఆడిన కేఎల్ రాహుల్ తన బ్యాటింగ్ అవసరాన్ని గుర్తించి గేర్ మార్చాడు. వీలుచిక్కినప్పుడు బౌండరీలు కొడుతూ.. సాధ్యమైన్ని సింగిల్స్ తీస్తూ స్ట్రైక్ రొటేట్ చేశాడు. భారత్ 250 స్కోరు చేస్తుందా అని అనుమానం ఉన్న వేళ రాహుల్ రాణించడంతో 284 పరుగుల మార్క్ చేరుకుంది. నితీష్ ఔట్ తరువాత సిరాజ్ సహకారంతో రాహుల్ సెంచరీ సాధించాడు. ఫోర్ కొట్టి సెంచరీ పూర్తి చేసుకున్న తరువాత రాహుల్ విజిల్ వేస్తూ సెలబ్రేట్ చేసుకోవడం అందర్నీ ఆకట్టుకుంది.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999